అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజనే వాడండి
తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని చర్మములకు
60 సంవత్సరములుగా పేరొందినది!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 231 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 23-11-1955 Reg No M 1118 6 పేజీలు 1 అణా.

ఇక విశాలాంధ్ర సమస్యను అధిష్ఠానవర్గమే పరిష్కరించాలి

బొంబాయి మినహా మహారాష్ట్రం ఏర్పాటు

మధ్యప్రదేశ్ శాసనసభలో తీర్మాన ప్రతిపాదన

విదర్భ ప్రజల భావం తెలుసుకునే వీలు

నాగపూర్, నవంబరు 21: కాంగ్రెసు కార్యవర్గం సూచించిన పద్ధతిలో మహారాష్ట్ర, కొత్త మధ్యప్రదేశ్‌ల నిర్మాణాన్ని చేయాలని కోరుతూ మధ్యప్రదేశ్ శాసన సభలో ముఖ్యమంత్రి పండిత శుక్లా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు

కొత్త మధ్యప్రదేశ్ రాజధాని విషయం తగాదాలో ఉన్నది గనుక దాన్ని ఒక సంఘం పరిశీలినకు, నిర్ణయానికి వదలడం తగునని ఆయన ఇందులో సూచించారు

ఈ తీర్మానంలో మహారాష్ట్రాన్ని ఇట్లా నిర్వచించారు: బొంబాయి రాష్ట్రములో మరాఠీ ప్రాంతాలు (విశాల బొంబాయి మినహాయించి) హైద్రాబాదులోని మరాట్వాడా ప్రాంతం, పర్తమాన మధ్యప్రదేశ్‌లోని మరాఠీ ప్రాంతాలు కలిసి ఈ రాష్ట్రం ఏర్పడుతుంది. మహారాష్ట్రంలో చేరబలపిందిగా విదర్భను జహ్వనిస్తాడు మరాఠీయేతర ప్రాంతాల జనభావాన్ని తెలుసుకుంటారు.

విదర్భ విషయం తేల్చుకోవచ్చు

ఈ తీర్మానంలో విదర్భవాదులను ఆశ్చర్యనిమగ్నులను చేసిన ఉదంతం ఇందులో ఒకటి ఉంది. నిన్న యీ శాసనసభ కాంగ్రెసు పక్షం విదర్భను గూర్చి చర్చకు అవకాశం ఇవ్వడానికి నిశ్చయించారు. ఇవాళ యీ తీర్మానములో ఆ అంశంలేదు ఇక యీ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, విదర్భ మహారాష్ట్రంలో ఒక భాగమే అవని, అయితే అక్కడి ప్రజల భావాన్ని తెల్సుకోడానికి ఇందులో అవకాశం వున్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ తీర్మానానికి రెండవ రణలు వచ్చాయి. (1) బొంబాయితో గూడా మహారాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి దీన్ని శ్రీ డి. ఎస్ పాటిల్ (ప్రతిపక్షం) ప్రవేశపెట్టారు. (2) గోండ్వానా రాష్ట్రాన్ని స్థాపించాలి. దీన్ని శ్రీ జాహోన్ (ప్రతిపక్షం) ప్రతిపాదించారు ఈయన ఇందులో 14 హిందీ జిల్లాలతోను, మధ్యప్రదేశ్‌లోని భాగపూర్, ఛిండారా, వార్ధా, బాందాలతోను, వింధ్యప్రదేశ్‌లో సర్గుజా జిల్లాతోను దీన్ని ఏర్పాటు చెయ్యాలని కోరారు (3) కొత్త మధ్యప్రదేశ్‌లో ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాను, రాజస్థాన్‌లోని సిరోంజ్ డివిజన్‌ను చేర్చాలని శ్రీ కృష్ణచంద్ర శర్మ మరో సవరణను ప్రతిపాదించారు ఇంకా ఇట్లాగే మరికొన్ని సవరణలు వచ్చాయి

ఇలాటి మూడు రాష్ట్రాలు మాకువద్దు

బొంబాయి, నవంబరు 21. "శ్రీ

5 వ పేజీ 1 వ కాలం చూడండి

బొంబై శాసన సభలవాయిదా

భాషారాష్ట్ర చర్చ నిలుపుదల

బొంబాయి, నవంబరు 22: బాలుగు రోజులుగా భుజాలాలీ కమిషన్ నివేదికపై ముఖ్యమంత్రి శ్రీ దేశాయ్ తీర్మానాన్ని చర్చిస్తున్న బొంబాయి శాసన సభలను ఇవాళ నిరవధికంగా వాయిదా వేశారు.

చర్చను వాయిదా వేయాలని రెవిన్యూమంత్రి శ్రీ బి. యస్. హీర్ ప్రతిపాదించిన తీర్మానాన్ని శాసనసభ గంటసేపు చర్చ అనంతరం ఆమోదించింది. లెజిస్లేటివ్ కౌన్సిల్లో కూడా శ్రీ బి. యస్. కాయే ప్రతిపాదించిన వాయిదా తీర్మానంకూడా ఆమోదించబడింది.

బొంబాయినగరం విడిగా, గుజరాత్, మహారాష్ట్రాలను విడదీసి మూడు రాష్ట్రాలు నిర్మించాలని సూచిస్తూ ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానం పైన పై వాయిదా తీర్మానం వల్ల వోటింగ్ జరగలేదు.

వోటింగ్ జరగనందువల్ల మహారాష్ట్ర సభ్యులు, శాసనసభ సభ్యత్వానికి ఇవ్వాలని తలపెట్టిన రాజీనామాలు ఇవ్వలేదు.

బొంబాయి శాసనసభల ప్రత్యేక సమావేశాలనే నిరవధికంగా వాయిదా వేస్తారని తెలుస్తున్నది.

జపాను ప్రధానిగా తిరిగి హతోయామా ఎన్నిక

టోక్యో, నవంబరు 22. జపాను ప్రధానమంత్రిగా తిరిగి హతోయామా తిరిగి ఎన్నికైనారు. 288 ఓట్లు అనుకూలంగాను 120 ప్రతికూలంగానువచ్చినవి. పోయవారంనాడు హతోయామా మంత్రివర్గం లిబర్ పార్టీ సభ్యులు డెమొక్రటిక్ పార్టీలో విలీన మవడానికి వీలుగా రాజీనామా యిచ్చింది. ఈ రెండు కలిసి కన్సర్వేటివ్‌పార్టీగా యేర్పడ్డాయి.

రెండు రాష్ట్రాలవాదుల సహాయ నిరాకరణపై శ్రీ గోపాలరెడ్డి వ్యాఖ్య

సంప్రదింపుల విధానం భగ్నం అయినదని మంత్రుల విచారం

కర్నూలు, నవంబరు 22: విశాలాంధ్ర సమస్యాపరిష్కారానికి ఇక చర్యతీసుకోనవలసినవారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గమూ, వారు నియమించిన ఉన్నతాధికార సంఘమూనని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు

విశాలాంధ్ర నిర్మాణంపై ఒక ఒప్పందం కుదుర్చుకోడంకు రేపు ఇక్కడ జరగనున్న ఈ ఉభయప్రాంతాల నాయకుల సమావేశానికి రావడానికి హైద్రాబాద్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె. వి నరసింగరావు, రెవిన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డిగారలు నిరాకరించటంపై వ్యాఖ్యానిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కె వి నరసింగరావుగారు వ్రాసిన జాబు తమకు చేరిందంటూ అందులోని వివరాలు చెప్పడానికి శ్రీ గోపాలరెడ్డి నిరాకరించారు

తెలంగాణా నాయకులు ఈ విధంగా సంప్రదింపులను బహిష్కరించిన విషయమై మీ అభిప్రాయం మేమిటి అని అడగగా ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు "ఇక మనం చేయగలిగినదేమీ లేదు వెంటనే విశాలాంధ్రను ఏర్పాటు చెయ్యాలన్న మన కోరిక ఉండనే ఉన్నది మార్చేమీ లేదు. ఇక ఈ సమస్య పందర్భంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం నియమించిన ఉన్నతాధికార సంఘమే చర్య తీసుకోవాలి"

ఇక అవకాశం లేదని అర్థంకాదు

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అబ్బూరి సత్యనారాయణ రాజుగారు ఇట్లా చెప్పారు: "రేపటి సమావేశానికి రారాదని తెలంగాణా నాయకులు ముగ్గురు నిర్ణయించుకోవడం గాక చాలా విచారంగా ఉన్నది ముఖ్యమంత్రి బూర్దుల రామకృష్ణారావుగారు ఇక్కడికి వస్తారనుకుంటున్నాం అనుకూలాలు భేదాలు పోగొట్టడానికి చేయగలిగినదంతా చేశాం. పరస్పర సామరస్య సుహృద్భావా లేర్పడడానికి సాధ్యమైనదంతా చెయ్యాలి."

"రాజకీయ నాయకులందరూ కార్యవర్గం సలహాను మన్నిస్తారనుకుంటున్నాను. తెలంగాణా నాయకులుకూడా అధిష్ఠానవర్గం సలహాను అనుసరిస్తారని ఆశిస్తున్నాను."

అధిష్ఠానవర్గం చెప్పిన సలహా స్పష్టంగా ఉన్నదా అని అడగగా శ్రీ సత్యనారాయణరాజు ఇట్లా చెప్పారు: "వెంటనే విశాలాంధ్ర నిర్మాణం జరగాలనే విషయానికి సంబంధించి సందేహమే అధిష్ఠానవర్గ సలహా మాకు అర్థమైనంతవరకూ స్పష్టంగానే ఉన్నది. తెలంగాణా నాయకులు ముగ్గురు ఇప్పుడు సమావేశానికి రామన్నంతమాత్రాన ఇక యీ సమస్యపై సంప్రదింపులు జరిగే అవకాశంలేదని అర్థంకాదు అవకాశాలు ఎప్పుడూ ఉంటవి."

నిగ్రహం అవసరం

విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి గౌతు లచ్చన్నగారు ఇట్లా వ్యాఖ్యానించారు "తెలంగాణా నాయకులు ఇక్కడికి వచ్చి సమావేశాలలో పాల్గొంటారనుకున్నాం. వారు రాకపోవడం దురదృష్టమే వెంటనే విశాలాంధ్ర యేర్పడడం మన అభిమతమైతే ప్రస్తుత పరిస్థితి బాగా వరణాన్ని చెడగొట్టేపని ఏదీ ఉభయపక్షాలూ చెయ్యరాదు ఇక్కడివ్వరూ విశాలాంధ్ర నిర్మా

5 వ పేజీ 3 వ కాలం చూడండి

ప్రభుత్వంచే వడ్ల కొనుగోలు

ధరలు నిలపడానికి చర్య

కలకత్తా, నవంబరు 21: పుకాన పంటలో ధాన్యాన్ని, బియ్యాన్ని మణుగు రు 6-14-0, రు 11-0-0 చొ॥ కొని ధరలు స్థిరంగా నిలపడానికి భారతప్రభుత్వం సహాయపడుతుందని ఇవాళ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ పంటలకు యీ ధరలు న్యాయమైనవని ప్రభుత్వం నిర్ణయించింది. వీనిని రైల్వే కేంద్రాలలోనే కొంటారు నిర్ణయమైన యీ ధరలలో గోనె సంచుల ఖరీదు చేర్చలేదు. పశ్చిమ బెంగాల్లో ఈ కొనుబడి కార్యక్రమానికి అనేకచోట్ల కొనుబడి కేంద్రాలను ప్రారంభిస్తారు. ధరలు పైప్రమాణాల కంటె తిగ్గుముఖం చూపినప్పుడే ప్రభుత్వం కొనుబడి ప్రారంభిస్తుంది.



ఢిల్లీ స్కౌట్లు హుమాయున్ గోరీవద్ద జరిగిన మేళాలో శ్రీ బుల్గానిన్‌కు అభివందనం చేశారు.

జమ్షెడ్‌పూరులో కొత్త ఉక్కు కర్మాగారం

అమెరికన్లతో తాతా ఒప్పందం

వాషింగ్టన్, నవంబరు 21: జమ్షెడ్‌పూరులో 189కోట్ల డాలర్ల ఖర్చుతో కొత్త ఉక్కు కర్మాగారం ఒకటి నిర్మించడానికి తాతా ఇనుము ఉక్కు కంపెనీ అమెరికాలోని హ్యాన్రీ జె కైజర్ కార్పొరేషన్‌తో ఒకఒప్పందం చేసుకుంది.

దీనివల్ల భారతదేశంలో సూరింట 45 వంతులు ఉక్కు ఉత్పత్తి వృద్ధి అవుతుంది తాతా కర్మాగారాలలో ఏడాదికి ఉత్పత్తి 18 లక్షల టన్నుల నుంచి 30 లక్షలకు పెరుగుతుంది.అమెరికాలో తప్ప ఇంత పెద్ద నిర్మాణానికి ఏ కంపెనీకీ ఇంతవరకూ కంట్రాక్టులభించ లేదుట, ఈ కర్మాగారం నిర్మాణానికి అయిదుకోట్ల డాలర్ల యంత్ర పరికరాలు కొనవలసి ఉంటుంది నిర్మాణానికి రెండున్నర సంవత్సరాలు పట్టుతుంది

ఈ ఒప్పందం కోసం తాతా కంపెనీకి కైజర్ కంపెనీకి మధ్య చర్చలు అమెరికాలో జరిగాయి

ఉక్కు ధరలు ఎక్కువగా ఉన్నాయి

న్యూఢిల్లీ, నవంబరు 21. ప్రస్తుతం ప్రపంచమంతటా ఉక్కు ధరలు ఆకాశాన్నంటుతున్నందున ఉక్కు పరిశ్రమకోసం ఇతర దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను చేసుకోవడం మంచిదికాదని ఇనుము ఉక్కుశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్ సభలో శ్రీ కె. కె. బాసుకు తెలియజేశారు.

దేశంలో ఉక్కుకొరత సుమారు 1060 వేల టన్నుల వరకు ఉన్నది ఈ లోటు పూడ్చుకోవడానికి జపాన్, బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ, బెల్జియం, ఫ్రాన్సు, రష్యా, బెల్జియం నుంచి దిగుమతి చేసుకుంటున్నాం" అని శ్రీ కృష్ణమాచారి వివరించారు.

1960-61 నాటికి 4000 వేల టన్నులకు మించి అవసరం అవుతుందో, కాదో ఇప్పుడు అంత ఖచ్చితంగా చెప్పలేమన్నారు.

గుజరాత్ రాష్ట్రం

సౌరాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ మోదం

రాజకోట, నవంబరు 21. సౌరాష్ట్ర కచ్, ప్రస్తుతం బొంబాయి రాష్ట్రంలోని గుజరాతీ ప్రాంతాలను కలిపి, గుజరాత్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి సౌరాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం ప్రకటించింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఆర్ యు పరీఖ్ ప్రవేశపెట్టారు

హిందూ వారసత్వపు బిల్లుపై రాజ్యసభ చర్చ

ఆడపిల్లలకు భాగం పంచడానికి సంఘం సిద్ధంగా ఉన్నదా?

న్యూఢిల్లీ, నవంబరు 21: సమిష్టి పరిశీలన సంఘం నివేదించిన విధంగా నేడు రాజ్యసభలో హిందూవారసత్వం బిల్లును గూర్చి చర్చ ప్రారంభమైంది.

ఈబిల్లు న్యాయవ్యవహారాల మంత్రి గత సమావేశంలో ప్రవేశపెట్టారు. అప్పుడు చర్చ పూర్తికానందువల్ల తిరిగి ఈ సమావేశంలో ప్రారంభమైంది.

బిల్లును సర్వసాధారణంగా అంతా సమర్థించినా, అక్రమ సంతానానికి గూడా ఆస్తిలో పాలు ఇవ్వాలనే అంశాన్ని సభ్యులు విమర్శించారు.

శ్రీ జె. ఎస్. బిష్ట్ పార్లమెంటులోని స్త్రీ సభ్యులు మితాక్షర న్యాయాన్నిగూడా దాయభాగం క్రిందకు

5 వ పేజీ 4 వ కాలం చూడండి

అశాంతివాది ఆవిష్కరణ

శ్రీ నెహ్రూ కృతజ్ఞత

న్యూఢిల్లీ, నవంబరు 22 బొంబాయి కాల్పులపై రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ఆవేశంతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలపైన చిత్తం వచ్చినట్లు కాల్పులు సాగించకూడదని సూచించి ఇలా అన్నారు. "మామటుకు మేము బుల్లెట్లు వాటిని దగ్ధం చెయ్యకుండా చూస్తాం" వెంటనే అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణన్ అందుకుని, "అయితే వీటికి మీరే బాధ్యులా?" అని అడిగారు. సభ అంతా గొల్లున నవ్వారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "వారి (భూపేష్‌గుప్త గారి) అనుయాయుల్ని గురించేకాదులు, ఇక మీదట బుద్ధిగా ఉండగలరని హామీ ఇస్తున్నారు. అందుకు వారికి కృతజ్ఞుణ్ణి."

బొంబాయిలో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సైనికబలాలను సిద్ధంగా వుంచినందువల్ల రాజ్యసభలో దర్పించవచ్చునని శ్రీ భూపేష్‌గుప్త పట్టుబట్టారు కాని సైనికబలాన్ని నిజంగా ప్రయోగించని, కారణం వల్ల దర్పకు వీలులేదని శ్రీ రాధాకృష్ణన్ తీర్పు ఇచ్చారు.

డిక్కాట్, నవంబరు 21: సౌత్ వేల్స్ నుంచి లండన్ వెళుతున్న ఒక రైలు 20 అడుగుల ఎత్తు వంతెనమీద నుంచి పడిపోయింది. ఈ ప్రమాదంలో తొమ్మిదిమంది స్త్రీలు ఒక పురుషుడు చనిపోయారు. 96 మంది గాయపడ్డారు.

బుల్గానిన్ టోపీ

ఖర్కానంగల్, నవంబరు 22: సోవియట్ నాయకులు ఇవ్వాళ ప్రొద్దున నంగల్ నుంచి భక్రా వెడుతూండగా శ్రీ బుల్గానిన్ నెత్తిమీద గడ్డి టోపీ గాలికి ఎగిరిపోయి ఒక కొండవాగులో పడిపోయింది. వారివెంట వున్న పోలీసు వుద్యోగి ఒకరు గభాల్న వారికి నిమిషంలో ఆ టోపీ తీసుకు వచ్చి శ్రీబుల్గానిన్‌కి ఇచ్చారు. ఫలితంగా ఆ పోలీసు వుద్యోగికి శ్రీబుల్గానిన్‌తో గాఢంగా కరచాలనం చేసే భాగ్యం లభించింది.

నిర్మాణం భలేగా వుంది

భక్రానంగల్, నవంబరు 22: రణతంత్రం దృష్ట్యా భక్రానంగల్ నిర్మాణం 'భలే' గా, 'అద్భుతం' గా వున్నదని సోవియట్ నాయకులు శ్రీ బుల్గానిన్, శ్రీ కృష్చేవ్ ప్రశంసించారు. స్థితిగతులంతేప్పి, చెడి రాంబులు చేయటం మొదలయినవని తటస్థించిన యీ ఆపదట్టగానీ, విద్యుదుత్పాదనా కేంద్రంగానీ దెబ్బతినకుండా వుండేటట్టు చూసి యీ నిర్మాణం జరుగుతున్నదని వారన్నారు.

భాక్రానంగల్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 21: సోవియట్ యూనియన్ ప్రధాని శ్రీ బుల్గానిన్, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కృష్చేవ్ ఈ రాత్రి ప్రత్యేక రైలుబండిలో బయలుదేరి నంగల్ వెళ్ళారు. ప్రధానమంత్రి, ఉపాధ్యక్షుడు ప్రభృతులు వీరికి వీడ్కోలిచ్చారు.

ప్రయాణానికి పూర్వం సోవియట్ నాయకులు నృత్యగాన ప్రదర్శన వీక్షించారు.

శ్రీ బుల్గానిన్ శ్రీ కృష్చేవ్ మన దేశం వివిధ ప్రాంతాలు చూసి, బర్మా వెళ్లి ఒక వారంరోజులుండి, తిరిగి డిసెంబరు 2-వ ఢిల్లీ తిరిగి వస్తారు.



లోక్‌సభ రాజ్యసభ సభ్యుల సంయుక్త సమావేశంలో శ్రీ బుల్గానిన్ శ్రీ కృష్చేవ్‌లు ప్రసంగించారు శ్రీ బుల్గానిన్ ప్రసంగిస్తున్నారు. వేదికపై వున్నవారు, డా॥ రాధాకృష్ణన్, శ్రీ మావ్‌లంకర్, శ్రీ కృష్చేవ్.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 22:

బంగారు బెండి నేటి మధ్యాహ్నం 2 గంటకు నవరసు 1-8 ఎడ్వర్డు బొమ్మ పేల్పుటార్పుతో నవో రు. 66-4-0
పెటాబంగారం తులం రు. 98-12-0
మూస బంగారు రు. 96-8-0
నిమ్మబెండి తులం100కి రెడి రు.176-0-0
చిల్లర ధర రు. 1-18-0

వెండి కిలోకు

(రకి పౌ॥ 1-8 ఎక్సుపోర్టు గిడ్డంగులు మెషిన్ పేల్పుటార్స్‌తో నవో) రు. 97-0-0
వేయిశతమూలె ఎక్సుపెల్లర్ బిలో 8% 500పౌ.) రెడిచిల్లరధర రు. 214-0-0
197 పెంకాయమూలె (87½ పౌనులు పేల్పుటార్పు అదనం అంబుమార్కు రు. 24-4-9
ఎం. ఎస్. బ్రాండ్ పౌన్డా 24-8-9
లాజా రు. 24-0-9

— అమ్ముడం

తిరుపత్తూరు (500 పౌ.) రు. 185-0-0

పంచదార

బ్రిటిక్ మునగరు (3 క్వాట్స్) 85-4-9
పైనాపిల్ (288 క్వాట్స్) 86-0-9
పాలుర్లకోట (2 క్వాట్) 85-4-9

మెండరు నోటీసు

రు. 88,990 పల రొస్టిచేటుతో 16 శాతపు మమ్మలేని రోడ్డు పై పనులు చేయుటకు పీలు చేసిన క్రొత్త మెండర్లను మునిసిపల్ కమిషనరుగారు 28-11-55 తేదీ పౌ॥ 4 గంటల వరకు అంగీకరింతురు. మెండరు ఫారములు కగ్గెలాలు గల పెట్టు 1 టికి పని 1 టికి రు. 1-0-0 పంపుక 26-11-55 తేదీవరకు చెల్లించి పొందవచ్చును. కొలతలను ఇతర వివరములకు ఇంజనీరును సంప్రదించగోరదగినది.

కర్నూలు, 18-11-55. } ఆర్. లక్ష్మీపతి, కమిషనర్, మునిసిపల్ ఆఫీసు.

మెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కత్తిపడాడు

తదనుగుణ పంతకము చేసినవారికే మొత్తము రు. 8450/ లకు మెటలు గ్రావెల్ పనులకు 28-11-55 తేదీ పాయంత్రం 3 గంటలవరకు పీల్చు మెండర్లు తీసుకొనబడును. పనిని పనులకు 5% తొలగ్గక మెండర్లు డిపాజిట్టు కట్టవలెను. వివరములు ఆఫీసు టయములో తెలిసికొనవచ్చును. డిపాజిట్టు లేని మెండర్లు విచారించబడవు. మెండర్లు ఆ తేదీన పాయంకాలము 5 గంటలకు తెరువబడును. జవాబ్దారి పంచన్న, ప్రెసిడెంటు, గ్రామ పంచాయతీ, కత్తిపడాడు, తణుకు తాలూకా. పశ్చిమ గోదావరి జిల్లా.

ఉచిత బహుమానం!

నం. 501 తలనూనె వుపయోగించువారి జుట్టు విరిగి పొడుగు గా అందముగా తుమ్మెదవలె యుండును.

ఒకసీసా రు. 2-8-0; 3 సీసాలు రు 6-8-0 ఒక్కొక్క బాటిలు కొనువారికి 15 నుండి గ్యారంటీతో పని చేయు రిస్టు వాచీ, ఒక క్రొత్త అంగారు పుంగరం బహుమానం యివ్వబడును. 3 సీసాలు ఒక్క పారికొన్నవారికి వాల్లు రిస్టు వాచీలు, 4 పుంగరములు బహుమానం. పిది నమ్మకపడ్డా ధర వాపస్.

కోహుర్ హౌస్ నెం. 666-పెం ట్రుకలను తీసివేసి దర్శమును మృదువు చేయును. 1 సీసా రు. 2-9; 3 సీసాలు 6 8-0, బహుమతులు పై వలె నే.

Saniyasi Ayurvedic Pharmacy, (A.P.M.) P B 1397, Delhi.

ట్యూబులలో ఎందుకు



ప్రీపేలలో కాకుండానా

* దినుసులు పరిశుద్ధము గాను దురుకుగాను ఉండును.
* పని సమయం కాలాలకు.
* కలుసినంత త్రిప్పకోన కీలగుటచే అతి పచ్చట రూడి.

తులెత్తి కందరముల పెప్పులు గుండె జబుబులకు

కలకత్తా మెమిత్ వారి వస్తువు

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, సుబ్రాడు-1.

కడపలో సాంఘికాభివృద్ధి

పౌరసహాయం ఎక్కువగా సంపాదించాలని శ్రీమతి త్రివేదీ హితవు

కడప, నవంబరు 20: ఈ పట్టణంలో సమగ్రాభ్యుదయ్యతి కార్యక్రమాలకు అవసరమైన జరుపుతున్న సంస్థలను శ్రీమతి పరమేశ్వరి త్రివేది చూచి, నిస్వార్థంగా సేవాధర్మం నెరవేర్చ వలసిందిగా హితవు చెప్పారు.

గవర్నరు శ్రీ త్రివేదీతో పాటు ఈ జిల్లా పట్టణ ఆడపడుచు శ్రీమతి పరమేశ్వరి త్రివేదీగారు వచ్చారు.

శ్రీమతి త్రివేది అంధశాలుర వసతి గృహాన్ని సేవా సమాజం విశాలంగా యీ వసతిగృహాన్ని కట్టించారు.

సేవాసమాజం అధ్యక్షురాలు శ్రీమతి కె. రామసుబ్బమ్మ, కార్యదర్శులు శ్రీపరుచూరి రాజం కృష్ణస్వామి, పార్వతీ పై న్యా నాథన్ గారలు స్వాగతం చెప్పారు.

మురికి ప్రాంతమైన సాయిబాబా కోటలోని మూకా శిశుసంరక్షణ కేంద్రంలో 20 మంది పిల్లల పిల్లలను శ్రీమతి త్రివేదీ చూచారు.

ఆ తరువాత మరొక కేంద్రానికి వెళ్లి తిరిగివస్తూ రాజా కేంద్రంలో పిల్లలకు పాల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీమతి త్రివేదీ ఆరంభించి చేసి కొన్ని మాటలు చెప్పారు.

మున్సిపల్ ఆసుపత్రి బాలుర వరకాల యూనిట్ చూచిన తరువాత శ్రీమతి త్రివేదీ మహిళా సమాజానికి వెళ్ళారు. సమాజం ఉపాధ్యాయురాలు శ్రీమతి కె. సుందరమణి స్వాగతం చెప్పారు. కార్యదర్శిని శ్రీమతి బాకరాజన్ పర్యవేక్షణం శ్రీమతి త్రివేదీకి పరిచయం చేశారు.

అక్కడి నుంచి సెయింట్ జాన్ ఆంగ్లోఇండియన్ పంపకు చెందిన వర్కింగ్ వాళ్లను చూడడానికి వెళ్లారు. అక్కడ ప్రధానురాలిచ్చా ప్రదర్శన, విశేష కాలక్షేపం జరిగినది.

శ్రీమతి బాకరాజన్ వందనము సమర్పించారు.

మహిళా సంక్షేమ కార్యక్రమాలు

మహిళా సంక్షేమ కేంద్రంలో ఆరాధ్య వసతోద్యోగి శ్రీమతి కృష్ణకుమారి ఎస్. రావుగారు స్వాగతం చెప్పారు.

అల్లిక, కట్టు, పుబ్బుల తయారు చేయడం నేర్చుకొనవలసిన శ్రీమతి త్రివేదీ చూచారు. కేంద్రం నిర్వహిస్తున్న హిందీశిక్షణ శాఖలో ఒక విద్యార్థిని ఆమె పరిశీలించారు. తూర్పు ప్రాంతం తిరుపున 50 మంది బాలికలకు సంగీత శిక్షణ ఇస్తున్నారని సమాజ నిర్వాహకురాలు పెందిన పాంథిక విద్యా శాఖాధికారిణి కుమారి పంద్రముణిగారు వివరించారు. ఇక్కడ సంగీతం నేర్చుకుని ఉపాధ్యాయినులకు సేవలను ఇస్తున్నామని చెప్పగా సరదాగా పనిచేసే వారిని పంపించలేక పోయారా అని శ్రీమతి త్రివేదీ ప్రశ్నించారు.

విడుదలైన ఖైదీల పిల్లలకు బహుమతి

పురపాలక సంఘం మహిళాశిక్షణ శిక్షణ పొందుతున్న ప్రాథమిక పాఠశాలలో స్థానిక రెడ్ క్రాస్ గౌరవ కార్యదర్శి డాక్టరు జి. జగన్నాథ రావుగారు గవర్నరు పత్నికి స్వాగతం ఇచ్చారు. పంచార వైద్యదళం చేస్తున్న పనిని శ్రీమతి త్రివేదీ చూచారు.

విడుదలైన ఖైదీల సహాయ సంఘం తరపున అధ్యక్షురాలు (జిల్లా జడ్జి) ఎస్. నారాయణ రావుగారు స్వాగతం చెప్పారు. అక్కడ చేరిన విడుదలైన ఖైదీలకు ఆమె కొంత డబ్బు పంచిపెట్టారు. వారి పిల్లలకు దుస్తులు కొనిపెట్టమని మరో 200 ఇచ్చారు.

అతరువాత ప్రభుత్వ బాలికల వున్నత పాఠశాలకు వెళ్ళారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పరమ్మతి బోయిరెడ్డి గారు స్వాగతం చెప్పారు.

తర్వాత స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి కూడా శ్రీమతి త్రివేది సందర్శించారు జిల్లా వైద్యశాఖాధికారి, డాక్టరు మోచ్. ఎం. రావుగారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు జానకి స్వాగతం చెప్పారు.

క్షయ చికిత్సా విభాగంతో సహా అన్ని విభాగాలనూ ఆమె చూచారు.

కోసుల యోగక్షేమాలను శ్రీమతి త్రివేదీ అడిగి తెలుసుకుని "కోసులను భయపెట్టవద్దు. వారిని కొంచెం భూతి భూతితో చూడండి. పాపభూతి, వాత్సల్యం కొంతవరకు బాధపడుతున్నవి" అని వర్తులకూ, మంత్రులు ఇచ్చేవారికి సలహా కూడా చెప్పారు.

పారిశుద్ధ్యపుసిబ్బందిజీతాలు

పౌ॥ పనివారల వాడను గవర్నరు శ్రీ చందూలాల్ సాధనలాల్ త్రివేదీ విన్న చూచారు. పర్యటన కార్యక్రమములో లేకపోయినా పౌ॥ పనివారల అభ్యర్థనను మన్నించి గవర్నరు ఆ వాడకు వెళ్ళారు. పంపాధ్యక్షుడు డాక్టరు జి. వి. ఎస్. రాఘవాచారి గారు గవర్నరుకు విజ్ఞప్తి సమర్పించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ సుబహ్మణ్య రహీంతుల్లా, కమిషనరు పి. జానకి రామ గారలు స్వాగతం చెప్పారు.

ఈ వాడకం 1921 లో నిర్మించారు. 82 ఇళ్లలో 118 కాపురాలున్నవి. మరో 28 ఇళ్లు కట్టించాలని సంకల్పిస్తున్నారు.

విజ్ఞప్తులో ఈ కోరికలున్నవి. పౌ॥ పనివారి జీతాలను రూ 30 కు పెంచాలి. రూ. 4 అదనపు వేతనం ఇప్పించాలి. పని ఎక్కువైంది కనుక ఇంకా ఎక్కువ మందిని నియమించాలి. విద్యుద్దీపాలవంటి సౌకర్యాలను ఏర్పాటు చేయించాలి.

వాడలో పని సౌకర్యాలను కమిషనరు గవర్నరుకు వివరించారు. ఇళ్లులేని పనివారికి ఇంటి అద్దెకింద నెలకు రూ. 8 ఇస్తున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో రూ 1,25,000 ఖర్చుతో వాడను విస్తృతంచేసే ఆలోచన ఉన్నదని కూడా కమిషనరు చెప్పారు.

గవర్నరు వాడ అంతా కలయ తిరిగి కొన్ని ఇళ్లు చూశారు. మంచినీటి పంపులను తనిఖీ చేశారు. వారి పిల్లలకు పుస్తకాలు కొని పెట్టమని గవర్నరు రూ 500 ఇచ్చారు.

ప్రాచీన కళా కౌశలంలో శ్రద్ధ

విద్యార్థులకు వెంకట్రావు గారి సలహా

అనంతపురం, నవం 19: "నాగరకతాభివృద్ధికి తోడ్పడే విజ్ఞానంతల్లి సంస్కృతి అభివృద్ధి అవుతుంది. విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగు చేస్తున్నారు; మన పూర్వుల కళా కౌశలాన్ని అలవర్చుకోవాలి. కట్టడాలలోను నీటివసరుల నిర్మాణంలోనూ, వారి చాతుర్యాన్ని తూర్చిగా అవలంబించుకోవాలి" అని ప్రణాళికా మంత్రి కళా వెంకట్రావుగారు మొన్న పాయంకాలం అనంతపురం ఇంజనీరింగు కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

"నాపేరుకు 'కళా' అని యింటి పేరు కలిగించి ఉంటంచే, విద్యార్థులు నే కళా గొప్ప కళాపోషకుడని, పైజ్ఞానిక సభలలో ప్రసంగములకు ఆహ్వానిస్తున్నారు. నాకు సాహిత్యాది ఎట్టి కళలలోనూ ప్రవేశము లేదు" అని వెంకట్రావుగారు ఛలోక్తిగా అన్నారు.

"విద్యార్థుల జీవిత పరమావధి కాము గ్రహించిన విద్యుత్ ప్రణాళిక నిర్వహణలో ఉపయోగించి, జాతిని జయప్రదం చేయడంలో ఉంది. మన రాష్ట్రంలో కావలసినంత జలసంపద విద్యుదుత్పత్తి అవకాశాలు, ఖనిజసంపద ఉన్నవి. వీటిని మనం సంపూర్ణంగా ఉపయోగంలోకి తెచ్చుకోవాలి" అని మంత్రి అన్నారు.

ఆంధ్ర విజ్ఞాన సమితి ఇంజనీరింగు కళాశాల వారేర్పరచిన ఆరవ పూర్వవిద్యార్థి సమావేశాన్ని ప్రసంగించుటకు వెంకట్రావుగారు మొన్న పాయంకాలము ఇచటికి వచ్చారు. ఆంధ్రరాష్ట్ర కానన సభ ఉప సభాపతి కల్లూరు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

కళాశాలాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. శేషగిరి గారు స్వాగతి పలికారు.

అధ్యక్షులు కల్లూరు సుబ్బారావుగారు ప్రసంగించుచు విద్యార్థులు తమార్జించిన విద్యా ప్రజా సామాన్యమునకు ఉపయోగించేటట్లుగా వారితో కలసి మెలసి అహంకారము వదలి ప్రవర్తించి పట్టణాలే గొరవాస్పదులవుతారు. అన్నట్లే పల్లెలకు సహకారము కలుగుతుంది. శీలవంతులై మనుట సుఖప్రదమని హితోపదేశం చేశారు.

తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు కార్యవర్గం

తాడేపల్లి గూడెం, నవంబరు 18: తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం కారదా గ్రామ ధాన్యాయం లో యిటీవల శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులుగా శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిని యేకగ్రీవంగా యెన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీ పంగ వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పెలగలదానిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా అల్లం మూలికార్జునరావు, తాడేపల్లి మునులయ్యగార్లు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు భూపతిరాజు సత్యనారాయణరాజు, గోరింట వెంకటేశ్వరరావురాజు, మందుమూరి సత్యనారాయణరాజు, పెద్దల పూడి రఘునాయకులు, జిగి జోగయ్య, కొత్తపల్లి రంగారావు ఎన్నికైనారు.

భీమవరం పట్టణకాంగ్రెస్ కార్యవర్గం

భీమవరం, నవంబరు 14: తాలూకా కాంగ్రెసు కార్యాలయములో శ్రీ కమిల జోగి జగన్నాథరావు అధ్యక్షతన పట్టణ కాంగ్రెసు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు-శ్రీ కమిల జోగి జగన్నాథరావు, ఉపాధ్యక్షులు-శ్రీ కురిగేటి శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి-శ్రీ అడిబాల వీరాస్వామి రాజు, సహాయ కార్యదర్శులు-శ్రీ సుంకర ముసలయ్య, శ్రీ మహమ్మద్ పాలుద్దీన్, సభ్యులు-శ్రీ గన శ్రీ సుబ్బారాయణ, శ్రీ పెమ్మెత్త సుబ్బరాజు, శ్రీ రామాన రంగనాయకులు, శ్రీ రామాయణం వేదయ్య, శ్రీ గూడూరి సత్యనారాయణ, శ్రీ తిరువర్తి సుబ్బారావు, శ్రీ నారపరాజు సుబ్బారావు, శ్రీ బూరి ఆప్పారావు, శ్రీ మెంటే సుబ్బారావు.

భారత, న్యూజిలాండ్ క్రికెట్ జట్లు హైదరాబాదులో ఆట ప్రారంభం కాకముందు కాబ్టన్ వ్యవహారాల మంత్రి శ్రీ బిందుతో గోష్ఠి కాలక్షేపం జరిపారు.

విశాలాంధ్రపై ప్రజాభిప్రాయం

సేకరించాలని చెన్నారెడ్డి సూచన

హైదరాబాదులో 144 సెక్షన్ అమలు

హైదరాబాదు, నవంబరు 20:—

"విశాలాంధ్ర నిర్మాణ సమస్యపై తెలంగాణా ప్రాంతంలోని నియోజకవర్గంలో సైనా ప్రమేయాగాత్మకంగా జరిగే ఎన్నికల పద్ధతిలో ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని హైదరాబాదు వ్యవసాయశాఖ మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు సూచించారు.

కోఠీలో జరిగిన ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సమావేశంలో పాల్గొని డాక్టరు చెన్నారెడ్డిగారు ఢిల్లీకి తిరిగివచ్చారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఇట్లా చెప్పారు: "తెలంగాణాలో సుమారు 90 మంది విశాలాంధ్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలను కలిపి వెయ్యాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిర్ణయించకూడదు లేదని నా నమ్మకం.

"నామటుకు నేను కాకినాడలో సర్వత్వానికి రాజీనామా చేసి ప్రత్యేకంగా తెలంగాణా సమస్యపై ఎన్నికలలో పోటీచెయ్యడానికి సిద్ధం.

"పోటీ ప్రజల అభిప్రాయం తెలుసుకొనడానికి మరికొన్ని మార్గాలున్నవి. హైదరాబాద్ ప్రజలే కాంగ్రెసు అభిప్రాయాన్ని తెలుసుకోవాలి. తీసుకోవచ్చు. తెలంగాణాలోని వివిధ సంస్థల ప్రతినిధులూ మరి కొందరు అభిప్రాయాలను నిర్మొహమాటంగా తీసుకోవచ్చు.

"ఇదివరకే కాకినాడలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రతినిధులలో ఒకరు తెలంగాణాలో పర్యటించి విశాలాంధ్ర సమస్యపై అక్కడి ప్రజల అభిప్రాయం తెలుసుకోవచ్చు.

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసులను ప్రదేశ్ కాంగ్రెసు, తదితర ప్రజాసంస్థలు బలపరచడాన్నిబట్టి తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలను కలిపివేయడాన్ని సిద్ధాంతరీత్యా వారు ఆమోదిస్తున్నారని విశాలాంధ్ర వాదులు ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంకాదు.

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసులను మేము బలపరిచి నంతమాత్రాన ఇష్టపడుగాని, ఇష్టపడుగాని విశాలాంధ్ర నిర్మాణాన్ని ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని మేము అంగీకరిస్తామని కాదు అంతరార్థం.

"ఈ సంవత్సరాల తరువాత, 1961 లో ఎన్నికలు జరిగినపిదప శాసన సభ్యుల అభిప్రాయం తెలుసుకోవడమే, మూడింట రెండువంతులు కావాలని కోరితే విశాలాంధ్రను ఏర్పాటు చేయవచ్చని ఇటీవలి సంఘం నివేదికలో ఉన్నది. ఈ నివేదికను మేము ఆమోదించామంటే అందులోని పద్ధతిని అంగీకరించామన్నమాట. అ పద్ధతిని న్యాయంగా అమలుజరిపి చూడాలని ఈ వాడుకూడా నేను చెబుతున్నాను"

శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులూ విజ్ఞాపన పత్రం పై 2 వేల మంది డాక్టరు చెన్నారెడ్డికి నిజాలాలతో సంతకాలు పెట్టారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. వి. నరసింగరావు గారు కూడా జాంపల్లి పై ఆశ్రమ సమర్పించారు.

144వ సెక్షన్

నవంబరు 23వ తేదీనుంచి డిసెంబరు 4వ తేదీ వరకూ హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో 144వ సెక్షన్ అమలు జరుపుతూ హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు లిచ్చారు. ఈ ఉత్తరువుల ప్రకారం ఊరేగింపులు, బహిరంగ సభలు కూడా జరపరాదు.

ఈనాటి ఇలువడిన గెజెట్‌లో ఈ విషయం ఇట్లా వివరించారు: "రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం కారణంగా ప్రజల అసంతృప్తిని పెంపొందింపజేసి వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు మరి ప్రారంభించి నందున రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వచ్చే పరిస్థితులు ఏర్పడినవి. ప్రజాజీవన సంఘటి స్థితిని, ప్రజాశాంతి భద్రతలకు తెరువు కలుగనట్లయితే భయపడదగ్గ కారణాలున్నవి. కనుక 144వ సెక్షన్ అమలు జరపడ మనవసరమయింది"

శాసన సభ్యుని అరెస్టు

పెద్దంపల్లి జాగ్రగనుల కార్మికులు 40 రోజులుగా పాటిస్తున్న సమ్మెకారణంగా శాసన సభ్యుడు కె. రాజారావు గారు నిరశనవ్రతం పాటిస్తున్నారు. నేటి ఉదయం అయనను అరెస్టుచేసి యంబిరాజు తీసుకువెళ్ళారు ఆత్మహత్య ప్రయత్నం నేరం అరోపించి ఆయనను అరెస్టు చేశారు.

విశాలాంధ్ర వాదుల ఊరేగింపు

హైదరాబాద్, నవంబరు 21:—

హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే పార్లమెంట్ సభ్యుడు డాక్టరు రాజ్ బహదూర్ గౌడ్ గారల నాయకత్వాన విశాలాంధ్ర నిర్మాణాన్ని జలపరిచే వారు నేడు నగరంలో ఊరేగింపు జరిపారు.

తమ ఊరేగింపు ప్రతాపగిరి కోటేశ్వరి జయంతి జరిగే నగరంలోని పెద్ద వీధులన్నింటిలోనూ తిరిగారు. "తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలను కలిపి వెయ్యాలి" అనే నినాదాలున్న అట్టలతో కర్నూలు సమావేశనలు జరపడానికి విశాలాంధ్ర, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల సమైక్యత అవసరం అనే నినాదాలతో ఊరేగింపు జరిగింది.

మానుకోటి పౌర విజ్ఞప్తి

మానుకోటి, నవంబరు 20: ఈ పురపాలక సంఘం, ఎలాగైనా 15 వ తేదీ సమావేశంలో కనీసం నే విశాలాంధ్ర నిర్మాణాలని కోరుతూ డా॥ గోపాలరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అధిక సంఖ్యాబలంతో ఆమోదించారు.

కోదాడు పంచాయతీ విజ్ఞప్తి

కోదాడు, నవంబరు 19: "అభివృద్ధిలో నున్న ఆంధ్ర ప్రాంతంలో కలిపితేనే, తెలంగాణా త్వరగా అభివృద్ధి కాగల అవకాశం ఉన్నది. కాబట్టి విశాలాంధ్ర నిర్మాణం యిప్పుడే జరగాలి" అని కోదాడు పంచాయతీ కేంద్ర ప్రభుత్వాన్ని హైదరాబాదు మంత్రివర్గాన్ని కోరుతూ వీర గ్రీవంగా తీర్మానించారు.

కొత్తగూడెంలో సభ

కొత్తగూడెం, నవంబరు 21: "విశాలాంధ్ర నిర్మాణం ముక్కోటి తెలుగు ప్రజల జన్మహక్కు. విడిపడు కూయాంలో భిన్నాభిన్నమైన ఆంధ్రప్రజ తిరిగి ఏకం కావాలని వాంఛిస్తోంది" అనినత రాత్రి అక్కడ జరిగిన అభిలషణీయ సమావేశంలో తలుపులు పక్కలు పుడ్డాటం లాడారు.

హైదరాబాదును విచ్ఛిన్నం చేయాలని సిఫారసు చేసినందుకు ఫజలాలీ సంఘాన్ని ప్రశంసిస్తూ విశాలాంధ్ర నిర్మాణం వాయిదా వేయాలన్నందుకు తీర్మానంలో తీవ్రంగా నిరసించారు. ఎలా విశాలాంధ్ర నిర్మాణాన్ని జలపరిచే వారు నేడు నగరంలో ఊరేగింపు జరిపారు.

క్రీడారంగం

హైద్రాబాద్ క్రికెట్ పోటీ

న్యూజిలాండ్: 68 పరుగులకు ఇద్దరి ఓటమి

హైదరాబాదు, నవంబరు 22. ఇవాళ మధ్యాహ్నం విరామ సమయానికి న్యూజిలాండు రెండు వికెట్లు 2 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది.

ఇవాళ ఆట మూడవరోజు ఇండియా జట్టు మొదటి ఇన్నింగ్సులలో 4 వికెట్ల నష్టానికి 498 పరుగులుచేసి డిక్లేర్ చేశారు.

న్యూజిలాండ్ జట్టు అంత పోట్లు చేయడం సాధ్యంగాదేమోనని ఇవాళటి ఆట ధోరణిబట్టి తెలుస్తున్నది. విన్న కొంచెం వర్షం కూడా పడినది. ఈ ఉదయం ఆకాశం మేఘావృతమై ఉన్నది.

మొన్న న్యూజిలాండ్ జట్టు తరపున ఆట ప్రారంభించిన సూట్ క్లిఫ్, ప్రీస్ట్రీ, ఒకరి వెంట ఒకరు ఓడిపోయారు.

న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టం 68 పరుగులు, సూట్ క్లిఫ్ 17-ఉమ్రిగర్ ఓడించారు. ప్రీస్ట్రీ 15-నస్తే ఓడించాడు.

గైకాట్ చేస్తున్నారు-12.
కె. ఆర్. రీడ్ " -24.

క్రికెట్ స్కోరు

టీపోటీకు, న్యూజిలాండ్ జట్టు 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేశారు.

భీమవరం, నవంబరు 19: శుభప్రదిద్ద పటు అ బందా కనకలింగేశ్వరరావు గారికి, పట్టణ న్యాయవాదుల 14 వ తేదీ సాయంకాలం, సన్మానం చేశారు. కనకలింగేశ్వరరావుగారు, యిటీవలి విశాల కర్నూటలో తమ అనుభవాలను వివరించారు. రష్యన్ ప్రజలకు, ఇంగ్లండు ప్రజలకు; భారతీయులన్నా, పెద్దలా అన్నా అమితమైన గౌరవం ఉన్నదని చెప్పారు. న్యాయవాది సంఘ కార్యదర్శి ఎస్. సుబ్బేశ్వరరావుగారు సందర్భాన్ని అర్పించారు.

న్యూయార్క్ దూది

డిసెంబర్ వాయిదా ధరలు

న్యూయార్క్, నవంబరు 21: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు క్రింది విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	34.34
నేటి ముగింపు ధర	34.34

శ్రీ వి. యస్. కృష్ణ తిరిగి ఎన్నిక

విశాఖపట్టణం, నవంబరు 21: ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా తిరిగి శ్రీ వి. యస్. కృష్ణ ఎన్నికైనారు. మూడేళ్లపాటు వీరి పదవిలో వుంటారు.

తీర్మానాన్ని శ్రీ కె. వి. రావుగారు ప్రతిపాదించారు. శ్రీ లక్ష్మీనారాయణ బలపరిచారు.

సభకు శ్రీ ముల్లాది వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యం. సత్యనారాయణరెడ్డి, ఊటుకూరి నారాయణరావు, తమ్మిశెట్టిరామలు, పి. సత్యనారాయణ, సుబ్బారావు, ప్రసంగించారు.

ఊరవకొండ పంచాయతీ తీర్మానం

ఊరవకొండ, నవంబరు 20: ఈ పంచాయతీ సభ్యులు యిటీవల సమావేశమై, వెంటనే విశాలాంధ్ర నిర్మాణానికి కృషి చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని శ్రీయుతులు పి. భీమన్న, కెట్టు కల్లప్పగారలు ప్రతిపాదించారు.

ఖమ్మం విద్యార్థుల విజ్ఞప్తి

ఖమ్మంపెట్టు, నవంబరు 18: నిన్న సాయంత్రం యిక్కడ విద్యార్థులేర్పరచిన బహిరంగసభలో తెలంగాణా జిల్లాలను ప్రత్యేకరాష్ట్రంగా యేర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ తీర్మానాన్ని శ్రీయుతులు పి. భీమన్న, కెట్టు కల్లప్పగారలు ప్రతిపాదించారు.

ఆకాశవాణి

గురువారం నవంబరు 24

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6-55 ప్రసార విశేషాలు 7 తెలుగున వా. 7-15 మదరాసు వి. వలె 7-30 సు ప్రా సు వలె 8 అం. వార్తలు.

మ॥ 12 30 మా॥ పాఠశాల వన్యమృగ శిక్షణకేంద్రయులు బందిపూరు ((ప్రసంగం) 1 వి. వలె 1-30 ఎ. వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2 వి. వలె 2-15 ఉ॥ పాఠశాల ఇంటి గ్రహ శోచ ఫ్యాక్టరీ (వార్తా చిత్రము) 4 ప్రా॥ పాఠశాల విదేశపు లేఖ న్యూయార్క్ నుండి.

సా॥ 5-30 మేమూ రి సర్వజ్ఞాన ప్రసూ వాం ఇ 6 సంగీతశిక్షణ 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగున వా 7-15 గ్రామ కార్యక్రమం గీతాలు ఏ. వెంకటరాజు 7-30 పుట్టుపూర్వోత్తరాలు: యెంకి 7-45 వాద్యసంగీతం-ఎస్. శే-వేణువు, కె. ఆర్. గణపతి-వేణువు (రి) 8 ఆంధ్రదేశపు జానపద గీతాలు (సుద్రాసుమండి రికి) 8-15 నిలయ విద్వాంసుడు 8-30 మేమూరి సర్వజ్ఞాన ప్రసూవాంబ-వీణ 9 ఆంగ్ల వా. 9-15 గీతమంజరి (రి) 9-30 గాన సుధ (రి) 10 ప్రసార సమాప్తి.

సు ప్రా కే (ఎ)

ఉ॥ 6-30 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 తిరువనంతపురం మణి భాగవతర్ (స్వాతి తిరునాళ్ అపురూప కీర్తనలు).

మ॥ 12-30 పాఠశాల 1 మహిళా మండలి ఆంధ్ర విద్యుత్కీమణులు: రంగాజమ్మ ((ప్రసంగం) మంత్రవాది లక్ష్మీదేవి కొమ్మవాయిలు: వి క మ కర్మ అక్క (రామకృష్ణుడు)-(ప్రసంగం: కె. విమలకుమారి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 తమిళ వా. 2-10 వి వలె 2-15 పాఠశాల (రి) 4.30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 కి. వి. వెంకటేశ్వరకాదాపస్వరం 6 సంగీతపాఠం 6-15 ప్రాంతీయ వా. 6-25 కెంగోట గంగాధరన్ 7 భక్తిగీతాలు 7-15 తమిళ వా. 7-30 క్లారినెట్ 7-45 వి వలె 8 మంత్రపుష్పం 9-15 తిరుచినపల్లి 9 45 పాండుపోనీ వాద్యసంగీతం. స్వామి కి. ఆర్. పార్వతీకర్: స్వరమండల (క్లా. కి.) 10 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

మ మ వా సు (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 ఉదయ గానము 7-30 ఎ వలె 8 అంగ్ల వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మా॥ పా శ వా 1 (రి) 1-30 అంగ్ల వా. 1 40 (రి) 1-50 తెలుగు వా. 2 తెలుగు 2-15 ఉ॥ పాఠశాల 4 ప్రా॥ పాఠశాల 4-30 ఎ వలె.

సా॥

స్కూల్ ఫైనల్ పరీక్షా కేంద్రం

మంగళగిరిలో ఏర్పాటు చేయిస్తానని వాగ్దానం

మంగళగిరి, నవంబరు 17: "ఇక్కడ స్కూల్ ఫైనల్ పరీక్షాకేంద్రం ఏర్పాటుచేయిస్తాను. ఈ పాఠశాల విద్యార్థులుమాత్రం కష్టపడి చదివి మూడికి దగ్గ మంది పబ్లిక్ పరీక్షలలో కృతార్థులు కావాలి. అట్లా వారు వాగ్దానం చెయ్యాలి. ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాఖకంటే చేనేత పరిశ్రమకు సంబంధించిన శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తేబాగుంటుందనుకుంటున్నాను" అని ఈ పట్టణంలోని చింతక్రింది కనకయ్య ఉన్నత పాఠశాల ధన వారానికి శంకుస్థాపన చేస్తూ ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు అన్నారు. సభకు కానమ సభ్యుడు ప్రగడ కోటయ్యగారు అధ్యక్షతవహించారు.

ముఖ్యమంత్రి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఉన్నత పాఠశాల పాలకవర్గం అధ్యక్షుడు ఉడతా వీరాస్వామిగారు స్వాగతం చెప్పారు.

గుంటూరుజిల్లా ఉత్తర ప్రాంతీయ విద్యాశాఖాధికారి శ్రీ సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టరు శ్రీ భగవాన్‌దాస్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వేణుగోపాలరావు, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రాఘవేంద్రరావు, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ మూల కొండయ్య, శాసనసభ్యుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు మొదలైనవారు కూడా ముఖ్యమంత్రివెంట వచ్చారు.

సభకు అధ్యక్షతవహించ వలసిందిగా కానమ సభ్యుడు ప్రగడ కోటయ్యగారిని పాఠశాల పాలకవర్గం కార్యదర్శి దాసెమ్ల రమాకాంతిరావుగారు కోరారు. పాలకవర్గం అధ్యక్షుడు వీరాస్వామిగారు ముఖ్యమంత్రికి సమర్పించిన స్వాగతపత్రంలో ఈ కింది కోరికలున్నవి. స్కూల్‌ఫైనల్ పరీక్షా కేంద్రాన్ని మంగళగిరిలో ఏర్పాటు చేయించాలి. పాఠశాలకు శాశ్వతంగా ప్రభుత్వం గుర్తింపు మంజూరు చేయించాలి. ఇంజనీరింగ్ శిక్షణ శాఖ శాఖ దానిని మంగళగిరిలో కొలకాలో ఏర్పాటు చేయించాలి."

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కీ రత్నంగారు నివేదిక సమర్పించారు.

ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ పాఠశాల చరిత్ర వివరించి భారత ప్రభుత్వం ఇచ్చే ధన సహాయంతో సాంకేతిక పరీక్షా కేంద్ర మొకటి ఇక్కడ ఏర్పాటు చేయించ వలసిందిగా అభ్యర్థించారు.

ఎవరినీ సహాయం అడగలేదు

జిల్లాబోర్డు సహాయం కోరకుండా ప్రభుత్వ సహాయ మపేక్షించకనే పాఠశాల నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సంతోషం ప్రకటించారు. విశాలాలిచ్చిన వారందరికీ కృతజ్ఞత చెప్పారు. విద్యార్థులు ఇంకా బాగా చదివి ఇంకా ఎక్కువమంది మంచి మార్కులతో కృతార్థులు కావడానికి కృషి చెయ్యాలని ఎహో చెప్పి ఇట్లా అన్నారు: 1957 మార్చి పరీక్షలకు వెళ్ళే స్కూల్ ఫైనల్ విద్యార్థులయినా సూటికి 55 మంది కృతార్థులైతే చాలా సంతోషం కలుగుతుంది. మయస్సుకు తగ్గ తిరగతులలో విద్యార్థులు విద్యాభ్యాసం చేసే విషయమై విద్యాశాఖ, పాఠశాలలను పడిపేవారు, విశ్వవిద్యాలయం శ్రద్ధ వహించాలి. ఇందుకు అనుగుణంగా ఉత్తరువులను సవరించదలచాన్నాం. కనిపం 10 సంవత్సరాల అనుభవమైనా ఉంటేనే గాని ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులను నియమించరాదు." ప్రగడ శాలవాగుగారు వందన సమర్పణ చేశారు.

అతరువాత ఆంధ్రరాష్ట్ర చేనేత పరిశ్రమ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చూచారు.

విజయనగరం జిల్లా ఏర్పాటు

పరిశీలిస్తారని మంత్రి వాగ్దానం

విజయనగరం, నవంబరు 18 "జిల్లాల పునర్విభజన సమస్య త్వరలోనే పరిశీలనకు వస్తుంది. విజయనగరం జిల్లాను ఏర్పాటుచేసే విషయంకూడా అప్పుడు పరిశీలిస్తాం." అని స్థానిక న్యాయవాదులసంఘం వినతిపత్రానికి సమాధానం చెబుతూ రెవిన్యూ మంత్రి కల్లూరి చంద్రమౌళిగారు నేడు అన్నారు.

చంద్రమౌళిగారు తమ ప్రసంగంలో ఇట్లా అన్నారు: "పరిపాలనా సౌలభ్యందృష్ట్యా రాష్ట్రంలోని జిల్లాలను పునర్వ్యవస్థీకరించవలసిన అవసరాన్ని చాలాకాలంగా ఆలోచిస్తున్నాం. అయితే ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమం కారణంగానూ, ఇప్పుడు విశాలాంధ్ర ఏర్పడనున్నందున వాయిదా పడుతూ వచ్చింది.

"విశాఖ జిల్లానుంచి శ్రీకాకుళం జిల్లాను విడదీసినా శ్రీకాకుళం జిల్లా అంత సంతృప్తికరంగా లేదు. విజయనగరం జిల్లా ఏర్పాటు విషయమై తప్పకుండా కృషిచేస్తాను."

న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు చెదురుమూడి వెంకటరావుగారు వినతిపత్రం సమర్పించారు. అందులో ఇట్లా ఉన్నది: "చారిత్రకంగానూ, సాంస్కృతికంగానూ, వాణిజ్య కేంద్రంగానూ కూడా విజయనగరం ప్రధానకేంద్రం. అయినా జిల్లాకేంద్రం కాకపోవడంవల్ల చాలా నష్టపడి పోతున్నది. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో మొత్తం 21 తాలూకాలున్నవి. జిల్లాకు 7 తాలూకాల చొప్పున పునర్వ్యవస్థీకరించి విజయనగం జిల్లా ఏర్పాటుచేయడం చాలా అవసరం,"

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసు మహాసభలు

గుంటూరు, నవంబరు 19: ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసు మహాసభలు డిశంబరు 15, 16 తేదీలలో ఇక్కడ జరుగుతవి. శ్రీమతి ఇందిరాగాంధిని మహాసభ ప్రారంభకురాలుగా ఆహ్వానించారు.

ఆహ్వానసంఘాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ నెల 18 వ తేదీన పట్టణ మహిళల సభ జరిగింది. రాష్ట్ర మహిళా కాంగ్రెసు సమావేశకర్త శ్రీమతి అమ్మన్నరాజా అధ్యక్షత వహించారు.

యీ క్రింది ఆహ్వానసంఘం ఎన్నికైనారు: అధ్యక్షురాలు శ్రీమతి కొల్లా కాయారమ్మ, ఉపాధ్యక్షురాలు-శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శిని-శ్రీమతి కొండా పార్వతీదేవి, సహాయ కార్యదర్శులు- శ్రీమతులు కొండలరావు, పి ఎస్. నారాయణరావుగారలు, సభ్యులు : శ్రీమతులు వి. వి. చౌదరి, శేషగిరిరావు, చంద్రమౌళి, జయప్రదాదేవి, రామానుజాచారి, డి. ఎస్. చౌదరిగారలు. వివిధ జిల్లాలనుంచి సభలకు ప్రతినిధులు వచ్చి జయప్రదం చెయ్యాలని ఆహ్వానసంఘం విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొప్పరపు బుచ్చిరామ కవికి సన్మానం

చేటపాలెం, నవంబరు 19: కాయపిపల్లి గ్రామంలో కొప్పరపు బుచ్చిరామ కవిగారి సన్మానం యీ నెల 15 వ తేదీన జరిగింది. సభకు ఉప్పులూరి జగన్నాథరావు చౌదరిగారు అధ్యక్షత వహించారు. పాఠుల తరపున కొమురాజు భద్రిరాజు పంతులుగారు కవికి రూ. 116 కాలువ సమర్పించి సత్కరించారు.

కవి శక్తి సామర్థ్యాలను ప్రశంసిస్తూ భద్రిరాజుగారు మాట్లాడారు. బుచ్చిరామకవిగారు అనువుగా "శ్రీ కృష్ణ విలాసం" పద్యాలు చెప్పారు.

ఇండోనీషియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ హట్టా, భారత ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్‌గారిని నవంబరు 15 వ తేదీన కలుసుకొన్నారు. డా॥ రాధాకృష్ణన్ ఎడమప్రక్కన ఉన్నవారు భారతదేశంలోని ఇండోనీషియా రాయబారి డా॥ ఎస్. ఎస్. పాతార్.



బొంబాయి మేయర్ పూపల, నవంబరు 16 వ తేదీన కమలా నెహ్రూ పార్కులో నేపాల్ మహారాజుకు పౌరులు తరపున స్వాగతపత్రం సమర్పించారు.



మంగళగిరిలోని చింతక్రింద కనకయ్య ఉన్నత పాఠశాల భవనమునకు ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు 17 వ తేదీన శంకుస్థాపన చేశారు.

మద్రాసు సంస్కృతుల సమ్మేళన క్షేత్రం

ఆప్రత్యేకతను కాపాడాలని శ్రీ విశ్వనాథం విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 21: "పరస్పర రాష్ట్ర సంప్రదాయాలకు చెందినవారంతా కలసిమెలసిఉంటూ సమస్త సంస్కృతిని పెంపొందించుకొనడానికి అత్యంత యోగ్యమైన క్షేత్రం మద్రాసునగరం. నిజానికి ఈ మహానగరంలో జరుగవలసినది అటువంటి సంస్కృతి పునస్థాపనే. ఇందుకు ఈ నగరంలోని అన్ని భాషలవారూ పూనుకొని, కలసి కృషిచేయడం అవసరం" అని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

కొట్టి శ్రీరాములు మెమోరియల్ ఆధ్వర్యాన నిన్న సాయంత్రం జరిగిన సభలో మాట్లాడుతూ, మద్రాసునగరం ప్రత్యేక రాష్ట్రంగానైనా యూనియన్ టెరిటరీగానైనా ఉండాలని శ్రీరాములుగారు త్రికరణశుద్ధిగా ఆశించారనీ, నగర జీవనం అనేక తరాలకు ముఖ్యవిధిగా భావించి, సమస్త్రీగా ఈ లక్ష్యసాధనకు కృషిచేయవలసి ఉన్నదనీ శ్రీ విశ్వనాథం చెప్పారు. నిజానికి మద్రాసు ఆంధ్రులకు చెందదని నిర్ణయించడంలో, చారిత్రక, సాంస్కృతికాది కారణాలను చేటికి లెక్కలోకి తీసుకోవడం జరుగలేదనీ, కేవలం రాజకీయ కారణాలవల్ల ఈ నిర్ణయం జరిగిందనీ ఈ సందర్భంలో ఆయన అన్నారు.

"ఈ విషయమై మనం ఏం చెప్పినా కేంద్రం వినేధోరణిలో లేదు. ఇది నిజంగా దురదృష్టకరం." అని శ్రీ విశ్వనాథం అన్నారు.

జనాభా లెక్కల సేకరణ క్షుణ్ణమవారాలను ప్రస్తావనకు తెచ్చి, అందులో అనేక తప్పులు అన్యాయాలు వివరిస్తూ, ద్విభాషాప్రాంతాలలోనూ, విశాలాంధ్రప్రదేశ్ ప్రాంతాలలోనూ జనాభా లెక్కలు సేకరించడం, లోపరహితంగా నిష్పాక్షికంగా జరగాలంటే తటస్థ ప్రాంతాలకు చెందిన వారినే ఇందుకు ఉద్యోగులుగా నియమించడం అవసరమని, ఈ సంగతి తాను ఇదివరలో ఒకసారి సూచించడం జరిగిందనీ ఆయన చెప్పారు.

ఇంతకుముందు ఈ సంఘ కార్యదర్శి శ్రీ వై. ఎస్. శాస్త్రి స్వాగతం చెబుతూ భాషాలాలీ సంఘం మద్రాసు విషయం పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కేశవలాల్ శాస్త్రి ప్రసంగిస్తూ, నగరంలోని అన్ని భాషల ప్రజలూ, స్నేహసద్భావాలతో కలసి కృషిచేసి, మద్రాసు నగరాన్ని అందరికీ చెందిన రాష్ట్రంగా రూపొందించుకోవాలని అన్నారు.

శ్రీయుతులు జలగం మల్లయ్యాయ్యంగారాయుడు, కెలెట్ హైస్కూలు ఆంధ్రోపాధ్యాయుడు వెంకట రమణయ్య, గోవిందస్వామి, బి. ఎస్. శర్మ, డా॥ కస్తూరి నారాయణమూర్తి, ఆచార్య పోమసుందరం ప్రభృతులు, మద్రాసులో ఈవాడు ఆంధ్రులు పడుతున్న ఆవస్థలను వివరించారు. విద్యా విషయకంగా తెలుగువారు పడుతున్న

బళ్ళారికోసం కన్నడిగుల అల్లరి

మరోజట్టు అరెస్టు

బళ్ళారి, నవంబరు 21. ఇక్కడికి సుమారు 20 మైళ్ళ దూరంలో ఉన్న గనికహళ్ళి ప్రాంతంలో తుంగభద్ర నీటిని చట్టవిరుద్ధంగా మైసూరు ప్రాంతంలోకి తరలించడానికి ప్రయత్నిస్తారనే అనుమానంపై అఖిల కర్ణాటక రాజ్యనిర్మాణ పరిషత్తుకు చెందిన 27 మందిని ఈనెల అరెస్టుచేసి ఇక్కడికి తీసుకు వచ్చారు.

బళ్ళారి, హోస్పేట, రాయచూరు తాలూకాలను కర్ణాటక రాష్ట్రంలో చేరుస్తూ ఉంచాలనే ఆందోళన సందర్భంగా నేడు అరెస్టయినది రెండవ జట్టు నవంబరు 16 వ తేదీ నుంచి ఇంతవరకూ యీ కారణంగా 202 మంది అరెస్టయినారు.

కాకినాడలో అంబర్ చర్కా శిక్షణ

కాకినాడ, నవంబరు 20: శిక్షణ కేంద్రానికి శ్రీ దేవధర్ జీ యీ నెల 16 వ ప్రారంభం చేశారు. శ్రీ బులుసు పాంబయూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ దేవధర్ జీ మాట్లాడుతూ ఖాదీ కార్యకర్తలకు డిసెంబరు 30 వరకు అంబర్ చరఖాపై శిక్షణ యిస్తారని మార్చి 30 వరకు జిల్లాలో మొత్తంపై 6 వేల అంబర్ చరఖాలు పనిచేయగలవని చెప్పారు. వీట ఫలితాలనుబట్టి ప్రభుత్వం వీటి వాడకం విస్తరింప జేస్తుందన్నారు.

శ్రీయుతులు వి. శేషకోపం, రామసోమయాజులు, ప్రసంగించారు.

చలివేంద్రపాలెం వంతెన

విజయవాడ, నవంబరు 18. కృష్ణా జిల్లా చలివేంద్రపాలెం గ్రామంవద్ద పొద్దుటూరు కాల్వపై నిర్మించిన వంతెనకు ఇటీవల పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం జరిపారు. ఈ వంతెన నిర్మాణానికి ఖర్చు అయిన 8,000 రూపాయలలో సగం ప్రజలూ, సగం ప్రభుత్వం భరించారు. ఈ సందర్భంలో జరిగిన సభలో కానమ సభ్యులు శ్రీ పేట కాపయ్య, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కేపాలబుచ్చిరాము కేవయ్యశెట్టి, శ్రీ జేరిరెడ్డి కోటిరెడ్డి మాట్లాడారు

ఒంగోలు, నవంబరు 17: రిక్షాలో 4 గ్యాలన్ల దొంగసార తెస్తున్న నేరానికి పి. కోటయ్య అనే ఆతనికి స్థానిక సబ్ మేజిస్ట్రేటు 6 నెలల కఠిన శిక్ష విధించారు.

ఇబ్బందులు తొలగించడానికి ఆంధ్ర నాయకులు ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని తగు ప్రయత్నాలు చేయాలని కోరారు. వెంటనే మద్రాసు నగరాన్ని ప్రత్యేక రాష్ట్రం చేయడం అవసరమన్నారు.

శ్రీ పందిరి మల్లికార్జునరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

అవసరమైతే ఎక్కువ పన్నులు చెల్లించడానికి వెనకాడరాదు

కాకినాడలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

కాకినాడ, నవంబరు 21: "అవసరమైతే ఎక్కువపన్నులు చెల్లించడానికి పౌరులు వెనుకాడరాదు. మీ పట్టణం అభివృద్ధికీ, దేశాభ్యున్నతికీ కొంచెం త్యాగదృష్టితో వ్యవహరించాలి" అని శనివారం కాకినాడ పురపాలకసంఘ పౌరసన్మానసభలో ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

పురపాలకసంఘం తరపున అధ్యక్షుడు పి. వి. కె. రావుగారు ముఖ్యమంత్రికి పౌరసన్మానపత్రం సమర్పించారు.

శ్రీ గోపాలరెడ్డి సన్మానానికి సమాధానం చెబుతూ ఇట్లా అన్నారు: "నిజంగా ప్రజాసేవ చేసేవారిని మాత్రమే వచ్చే ఎన్నికలలో ఎన్నుకుంటే విషయమై పౌరులు శ్రద్ధ వహించాలి. కాకినాడ అందమైనదే. అభివృద్ధి పనులన్నీ చేయించవలసిందే."

"పురపాలక సంఘాలకు ఇప్పటికంటే ఎక్కువ అధికారాలు ఇచ్చే విషయమై పురపాలక సంఘాధ్యక్షుల మండలి ప్రభుత్వానికి విజ్ఞప్తులు సమర్పించారు. ప్రజలకు వీలైనంత ఎక్కువ ప్రయోజనం కలిగేటట్టు చక్కగా పరిపాలన నిర్వహించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తారు."

"కలకత్తా మెయిలును ఈ పట్టణం మీదుగా తిరలించే విషయం ప్రధానంగా కేంద్రప్రభుత్వి వ్యవహారం. భారతప్రభుత్వ పరిశీలనకు ఈ విషయం వచ్చినప్పుడు రాష్ట్రప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తారు."

"ధూళగర్భ మురుగుకాలువల పథకాలకు ప్రాధాన్యతనిస్తే ఉన్నది. దాని ప్రకారం జరిపిస్తాం. పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు పురపాలకసంఘం కొంత అప్పు సేకరించాలి. ప్రభుత్వం కొంత సహాయం చేస్తారు."

"మద్రాసు రేవునుంచి కాక ఇకనుండి రేవులనుంచి మన పరుకులను రవాణా చేసుకోవాలి. కనుక కాకినాడ రేవును అభివృద్ధిచేసే విషయంలో మీకు ఉన్నంత శ్రద్ధాశక్తులు ప్రభుత్వానికి ఉన్నవి."

"అనేకమంది ప్రముఖులు వచ్చి తెచ్చిన ఈ పురపాలకసంఘం గౌరవ ప్రతిష్ఠలకు తగ్గట్టు బాగుగా వ్యవహరించదలసిందిగా పభ్యులకు విజ్ఞప్తి."

జగన్నాయకపురం వంతెనను రవాణార్థశాఖ తీసుకుని మరమ్మతు చేయించాలనికూడా స్వాగతపత్రంలో పురపాలక సంఘం ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

ఈ సభకు ముందు ఇక్కడికి 6 మైళ్ల దూరంలో ఉన్న వాకాడలో ప్రాథమిక పాఠశాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పట్టాభి రామారావు, ఆర్. అచ్చయ్యరావుగారలు, శ్రీ మొసలికంటి తిరుమలరావు తదితరులూ వెంటరా కాకినాడ తాలూకా పడవల, చొల్లంగి, కరంగి, తాళ్ళరేవు, నీలాపల్లి, జార్జిపేట, దుర్గరుద్రం, కొల్లపాలెం గ్రామాలలో నిన్న ఉదయం బెజవాడ గోపాలరెడ్డిగారు పర్యటించారు.

జిల్లా రెవిన్యూశాఖ ఉద్యోగుల ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యమంత్రి నిన్న మధ్యాహ్నం అధ్యక్షత వహించారు. ఆటలలో గెలుపొందినవారికి శ్రీమతి కె. ఎస్. మూర్తప్పగారు బహుమతులు పంచిపెట్టారు.

యానాంలో

యానాంలో ముఖ్యమంత్రికి అక్కడి పరిపాలనా నిర్వహణాధికారి శ్రీ ఆమీర్ అహమ్మద్; మేయర్ కె. పరశురాం మొదలైనవారు స్వాగత మిచ్చారు వారు సమర్పించిన స్వాగతపత్రంలో ఇట్లా ఉన్నది. "ఇంజనీరు సహకారం లేకపోవడంవల్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధన సహాయాన్ని పూర్తిగా వినియోగించుకునే అవకాశం లేకపోయింది."

ముఖ్య మంత్రి ఇట్లా సమాధానం చెప్పారు. "యానాం చట్టబద్ధంగా ఆంధ్రలోకి మారేవరకూ ప్రభుత్వం చేయగలిగిన దేమీ లేదు. ఒకరికపైమరొకరు పనిచేసే పద్ధతి కట్టిపెట్టి పరస్పర సహకారంతో కృషిచేసి అభ్యున్నతికి సహకరించాలి అలిధంగా మీకు లభించిన డబ్బును సక్రమంగా వినియోగించాలి. చట్టబద్ధంగా ఈ ప్రాంతం ఆంధ్రలో కలిసిపోయిన తరువాత ఆంధ్ర ప్రభుత్వంతో సహకరించాలి."

శివార్లతో సహా యానాం జనాభా 16 వేలు. ఆప్రాంతం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇటీవలనే రూ 4 లక్షలు మంజూరు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో 8 రోజుల పర్యటన పూర్తి చేసుకుని ముఖ్యమంత్రి నిన్న రాత్రి ఇక్కడి నుంచి విజయవాడకు బయలు దేరి వెళ్ళారు.

చీపురుపల్లిలో మహిళల దినోత్సవం

చీపురుపల్లి, నవం 20: శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతన మహిళాదినోత్సవసభ జరిగింది. ఆటలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు పంచిపెట్టారు. ఇమ్మాచేవన్ ఆచార్యగారి హాస్యప్రదర్శనం జరిగింది. నూతి వెంకటలక్ష్మగారు వందనాలు సమర్పించారు.

'సంతానం' శతదినోత్సవం

వినోదంతోపాటు కళ్ళు సంస్కరణ అవసరం

గుంటూరు, నవంబరు 20: 'కృష్ణ మహల్' సినిమాహాలులో ఈ నెల 18 వ తేదీన 'సంతానం' చిత్రం శతదినోత్సవం జరిగింది. ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి పి. చంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించారు. శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాస్ బహుమతులు పంచిపెట్టారు. హాలు యజమానుల తరపున వై. అబద్దయ్యగారు అతిథులకూ, నటీనటులకూ స్వాగతం చెప్పారు. డైరెక్టరు రంగబాధదాసుగారు చిత్రంలో నటించిన నటీనటులను, రచయితను, సంగీత దర్శకుని పరిచయంచేశారు.

కేవలం వినోదంగాకాక సంఘం అభ్యున్నతికి కూడా సినిమా ఏ విధంగా యోగపడితే బాగుంటుందని న్యాయమూర్తి చంద్రారెడ్డిగారు అన్నారు. సినిమా రంగంలో పదుతున్నవారికి ఇంకా ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని హిందూ కాలేజి ప్రధానాచార్యులు వి సుబ్బారావుగారు అన్నారు. సినిమా కళాకారులు నాటక కళాభ్యున్నతి దృష్టిలో కూడా కృషి చెయ్యాలన్నారు.

సినిమా కళాకారులు ఉత్తమశీల సంపన్నులై ఆదర్శంగా నడుచుకొనడానికి ప్రయత్నించాలని అడ్వొకేట్ జనరల్ డి. వరదరాజాగారు హితవు చెప్పారు. న్యాయవాదుల సంఘ కార్యదర్శి శ్రీ పి. వి. రమణరావు, ఆంధ్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కొసు బ్రహ్మానందరెడ్డి గారలు కూడా మాట్లాడారు.

ఆ తరువాత చిత్రం నిర్మాతలతరపున డిస్ట్రిబ్యూటర్లకూ హాలు యజమానులకూ నటీనటులకు రజతపాత్రలు బహూకరించారు. డిస్ట్రిబ్యూటర్ల తరపున కూడా బహుమతుల నిచ్చారు. శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, కేలంగి, రంగారావు, కుటుంబరావు, మిక్కిలినేని, చలం గారలు శ్రీమతి సావిత్రి, శ్రీమతి కనకమ, జూనియర్ నాగేశ్వరరావు, రచయిత శ్రీ అనిశెట్టి సుబ్బారావు, సంగీత దర్శకుడు శ్రీ సుసర్ల దక్షిణామూర్తి మొదలైనవారు బహుమతులు అందుకొని కృతజ్ఞత చెప్పారు. రంగబాధదాసుగారు వందన సమర్పణ చేశారు.

గుగించి ముచ్చటించారు.

శ్రీ అనంత బద్మనాభశాస్త్రి అఖిల భారత పోటీలో సంస్కృతాభిధాన బద్ధీత పై వ్రాసిన వ్యాసానికి శ్రీ రాజేంద్రబాబు బహుమతి లభించింది. పాలకుల తరపున శ్రీ శాస్త్రికి సూటవడ్డ హార్దు, ఖద్దరు శాలువలు శ్రీ సోమేశ్వరరావు సమర్పించారు. శ్రీ పెరుకుపాడ సుబ్బారావు సన్మానపత్రం చదివారు.

70 ఏండ్ల నుండి ప్రసిద్ధిగాంచినది.

అందరు కెమిస్టులవద్దను అంగళ్లలోను దొరకును.

బాట్లీవాలా ఎగ్ మిక్సర్ మరియు మాత్రలు.

చలిజ్వరము ఇన్ఫ్లుయెంజా అన్ని జ్వరములకు

Sole Manufacturer: Dr H L BATLIWALLA SONS & CO LTD.
Batliwalla Building, 93 B Portuguese Church Street,
Tele Add "CAWASHABAD" Dadar, Bombay-28.

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇది జలుబు, దగ్గు, ప్రారంభదశలోను మరిదినను రొమ్ము పరికము, న్యూమోనియా, కక్కుబాయిదగ్గు, ఫ్లుపమము, తదితర శ్వాస సంబంధమైన జబ్బులకన్నిటికి అమోఘమైన చికిత్స.

బెంగాలీ కెమికల్ కలకత్తా-బొంబాయి-కాశీపూర్.

మద్రాసు సేలు డిస్ట్రిబ్యూటర్లు :- మెసర్సు. ఆర్. ఎల్. గొందర్ & కంపెనీ, 59, బందరువీధి, మద్రాసు - 1.

ఆంధ్ర సేలు డిస్ట్రిబ్యూటర్లు :- మెసర్సు. సత్యనారాయణ పార్మశీ, విజయవనగరం, మరియు హనుమరివీధి, విజయవాడ - 1.



గంటల పంచాంగం

శ్రీ శుభకృత్ నామ సం॥ కార్తిక శు॥ అష్టమి 1955- నవం॥ నవంబరు 23 బుధవారం సూ॥ అష్టమి 11-26 వరకు 24-41 వర్జ్యం 7-4 ల 8-44 వరకు.

శు॥ నవమి నవంబరు 24 గురువారం సూ॥ నవమి 11-48 పూర్వా రా 1-6 వర్జ్యం 7-12 ల 8-50 వరకు.

ఆంధ్రపత్రిక

ఒక్క రోజుకు రూపాయంతకు
మనవారు శుక్రవారము తన మనుమలకు కగిలి కొనుటకు నవనీయమునకి
కూడాయనుకు వరమదర వరకుమంగెల్ (మహాభారతము)

శ్రీ శుభకృత్ నామ సం॥ కార్తిక శు॥ అష్టమి బుధ వారం

కర్నూలు సంప్రతింపుల బహిష్కారం

విశాలాంధ్ర విషయమై ఇటీవల కర్నూలులో ప్రారంభం కావలసిన సంప్రతింపులలో పాల్గొనదలచలేదని హైదరాబాదు నాయకులు ముగ్గురు వెల్లడించారు. తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కాంచిస్తున్నారని, కనుక ఏ ప్రాతిపదికపై విశాలాంధ్ర ఏర్పడాలనే విషయాన్ని చర్చించడం అనవసరము, అప్రస్తుతము అని హైదరాబాదు నాయకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినప్పుడు కూడా పరిస్థితులు దాదాపు ఇదేవిధంగా వున్నవి. అయినా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రనిర్మాణాన్ని వ్యతిరేకించ లేదు. హైదరాబాదు నాయకులు కూడా అదేవిధంగా వ్యవహరించగలరని ఆశిస్తున్నాము. హైదరాబాద్ నాయకులు తమ నిర్ణయం తిరుగులేనిదని భావించిన పక్షంలో హైదరాబాద్ విభజనే వాయిదా వేయవలసివుంటుంది. 1957 లో ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర భవిష్యత్తుపై కొత్త శాసనసభ నిర్ణయం చేయవలసివుంటుంది. ఆ సందర్భంలో తెలంగాణా ప్రతినిధులు విడిగా సమావేశమై నిర్ణయం చేయడానికి అవకాశం వుండదు తెలంగాణా ప్రత్యేకరాష్ట్రంగా వుండాలని వాదించేవారు ఈ విషయాలన్నింటినీ విచారించాలని కోరుచున్నాము నిర్బంధానికి అవకాశంలేదు. అవసరమూ లేదు.

జర్మన్ ఖైదీల విడుదల

కొంతజరిగి ఆగిపోయిందట

బాన్, నవంబరు 21. అక్టోబరు మొదట్లో ప్రారంభమైన ఖైదీల తిరిగి రావడం ఎందుకు ఆగిపోయిందో సోవియట్ యూనియన్‌కు పారిసు లోని రాయబార కార్యాలయంద్వారా కోరదలిచామని పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రి హెర్ హాల్‌స్టీన్ వాన్ బ్రెంటానో నేడు విలేకరులతో చెప్పారు.

ఇంతవరకు తూర్పు జర్మనీలో సోవియట్ రాయబారిని యీవిషయమై అడగగా తనకేమీ తెలియదని, మాస్కోకు కబురుచేసి కనుక్కుంటామని చెప్పారట. ఇంతవరకు 9626 మందికి 5908 మందిని మాత్రమే విడుదలచేశారట.

రాయబారసంబంధాలు ఏర్పాటు చేసుకోవడంపై ఒప్పందం ఇంకా కుదరనందున యీఆలస్యం జరుగుతున్నదేమోనని కొందరు భావిస్తున్నారు. కాని దానికి దీనికి ఏమీ సంబంధం వుండదని మాస్కో చర్చలలో ఆడెనౌవర్‌కు సోవియట్ నాయకులు చెప్పారట.

ఆస్ట్రియా తటస్థదేశ మైనట్లు జర్మనీ పూర్తిగా గుర్తిస్తోందని బ్రెంటానో చెప్పాడు. తనయత్నం నుంచి మొన్ననే తిరిగివచ్చాడు.

ప్రకటించుగల అర్హతగలవారు కారని వాదిస్తున్నారు. వీరి వాదనను అంగీకరించేపక్షంలో, హైద్రాబాద్ రాష్ట్రాన్ని మూడు భాషాప్రాంతాలు విడదీయడంపై కూడా హైద్రాబాద్ శాసనసభ నిర్ణయం చేయరాదు. హైద్రాబాదురాష్ట్ర భవిష్యత్తుపై ఏవిధమైన నిర్ణయం చేయడానికి ఇప్పటి హైద్రాబాద్ శాసనసభకు అధికారం లేనప్పుడు, కర్నాటక, మహారాష్ట్ర జిల్లాలను మాత్రం పేరుపేని, తెలంగాణా జిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలనే తీర్మానం చేయడానికి కూడా ప్రస్తుత శాసనసభకు అధికారం లేదు.

ఎనిమిదో జిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు, ఆ ప్రాంతంలోని కొందరు, ఆ ప్రతిపాదన అమలు జరగాలని పట్టుబట్టడంలో విపరీత మేమీ లేదు. కాని 1961 లో జరగాలని సూచింపబడిన నిర్ణయం, 1955 లోనే జరగాలని సూచించడం జరిగినప్పుడు ఆ సూచనను అంగీకరించడం సబబు. క్రిందటి ఎన్నికల లో తెలంగాణాలో వుండిన ప్రత్యేక పరిస్థితులు కారణంగా కమ్యూనిస్టులు హెచ్చుమంది ఎన్నికైనారని, కనుక విశాలాంధ్రపై నిర్ణయం ఇప్పుడు జరుగరాదని వాదించడం మాత్రం అంత సబబుగా లేదు. ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినప్పుడు కూడా పరిస్థితులు దాదాపు ఇదేవిధంగా వున్నవి. అయినా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రనిర్మాణాన్ని వ్యతిరేకించ లేదు. హైద్రాబాదు నాయకులు కూడా అదేవిధంగా వ్యవహరించగలరని ఆశిస్తున్నాము. హైద్రాబాద్ నాయకులు తమ నిర్ణయం తిరుగులేనిదని భావించిన పక్షంలో హైద్రాబాద్ విభజనే వాయిదా వేయవలసివుంటుంది. 1957 లో ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర భవిష్యత్తుపై కొత్త శాసనసభ నిర్ణయం చేయవలసివుంటుంది. ఆ సందర్భంలో తెలంగాణా ప్రతినిధులు విడిగా సమావేశమై నిర్ణయం చేయడానికి అవకాశం వుండదు తెలంగాణా ప్రత్యేకరాష్ట్రంగా వుండాలని వాదించేవారు ఈ విషయాలన్నింటినీ విచారించాలని కోరుచున్నాము నిర్బంధానికి అవకాశంలేదు. అవసరమూ లేదు.

శాంతికోసం భారత దేశం చేస్తున్న కృషి

పార్లమెంటులో బుల్గానిన్ ప్రస్తుతి

కమ్యూనిజం ఎగుమతి చేయడం లేదని శ్రీ కృష్ణేవ్ ప్రకటన

మాస్కో, నవంబరు 21: ఆర్థిక, పారిశ్రామిక, సాంస్కృతిక పరిస్థితులలోనూ, వైజ్ఞానిక, సాంకేతిక పరిశోధనారంగాలలోనూ సోవియట్ రష్యా గడించిన అనుభవాన్ని భారతీయులు ఏమాత్రమయినా ఉపయోగించుకోదలిస్తే తమకెట్టి అభ్యంతరం లేదనీ, సంతోషంతో ఇష్టపూర్తిగా పారిశ్రామికులను అన్ని విధాల భారతదేశానికి సహాయపడటమే తమ అభిమతమనీ సోవియట్ ప్రధాన మంత్రి మార్షల్ బుల్గానిన్, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. ఎస్. కృష్చేవ్ భరతవాక్య ఇచ్చారు.

బుల్గానిన్, కృష్చేవ్ ఇచ్చిన పార్లమెంటు సమిష్టి సమావేశంలో ప్రసంగించారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ వారికి స్వాగతం చెబుతూ నాగరకత పంరక్షణా, శాంతి సంస్థాపనాపరం సోవియట్ ప్రభుత్వం, ప్రజలూ చేస్తున్న కృషికి భారతదేశ నిరంతర సహకారం వుంటుందని హామీ ఇచ్చారు.

ఈ సమావేశం జరిగిన పార్లమెంటు మధ్య భాగాన్ని ప్రేక్షకులతో కిటకిట లాడిపోయింది. సోవియట్ నాయకులు వచ్చి అర్జానసాలు ఆక్రమిస్తున్నప్పుడు హర్షధ్వానాలు చెలరేగాయి. వారి పరిచయం లోక్ సభ సభాపతి శ్రీ జి. మావలంకర్, రాజ్యసభ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ ఉపన్యసించారు.

బుల్గానిన్ ప్రసంగం

బుల్గానిన్ ఇట్లా ప్రసంగించారు: ఆర్థిక, పారిశ్రామిక పరిశ్రమలలోనూ, వైజ్ఞానిక సాంకేతిక పరిశోధనా రంగాలలోనూ మేము ఉపయోగపడగల సహకారం ఇతోధికం కావటానికి ప్రస్తుతం సర్వప్రకారాలా కలవని నా అభిప్రాయం. ఆర్థిక రంగంలోనూ, వైజ్ఞానిక రంగంలోనూ మేము గడించిన అనుభవాన్ని మీకు పంచటానికి మేము సిద్ధంగా వున్నాము. మా ప్రజల అభిమతము ఇదే.

రష్యా భారత దేశాల విదేశాంగ విధానాలలో చాలా పోలికలు వుంది. ఒక లక్ష్యాలకోసం మనం ప్రయత్నిస్తున్నాం. అంతర్జాతీయ వైషమ్యాలను తగ్గించటం, శాంతిని రక్షించి, పోషించటం, యుద్ధాన్ని నివారించి దాని పోకడలనుంచి మానవకోటిని కాపాడటం, యుద్ధప్రపంచంలోని ప్రజలకు శాంతియుత జీవితంపట్ల వుండే ఆసాంక్షలు అనుభవించే అవకాశం కలిగించటం-ఇవి మన లక్ష్యాలు. ఇంతకంటే ఉన్నతమయిన ఆశయం ఏమీ వుంటుందీ? ఈ ఆశయ సాధన కోసం ఎంత కష్టించి అయినా పనిచేయవచ్చునని అంటే అందుకు మీరంతా కూడా వారసే నా వుద్దేశం."

సామ్యాలు ఉన్నవి

"ఇంతేకాదు. మన మధ్య అనేకాలు అంతరిక్ష జీవితాలపల్ల మన పై పడిన బాధ్యతా భారాలను నిర్వర్తించటంలో కూడా మన పుథివియులకూ ఎంతో సామ్యంవుంది. మా ప్రజలు అక్టోబరు విప్లవంలో విజయం గాంచినప్పుడు దేశంలో ఆర్థిక, సాంస్కృతిక మార్పులు కొనితీరవాలనీ, పరిశ్రమలు బాగా పెంపొందించి సామ్యవాద ప్రభుత్వం కొలిక్కివ్వాలనీ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఈ మహా కార్యభారాన్ని విజయవంతంగా నెరవేర్చారు."

"మీరు మీ మార్గం అనుసరిస్తున్నారు. బలవంతాన్ని కాకుండా తొలగించుకొన్న మీ మార్గాన్ని మీ పరిస్థితులకు తగినట్లుగా రూపొందించుకోవటం మీ లక్ష్యం. ఈ లక్ష్యసాధనకు మీరు చేస్తున్న కృషిని సోవియట్ ప్రజలు పూర్తిగా అవగాహన చేసుకొని, అత్యంత సానుభూతితో గమనిస్తున్నారు."

"మే మిక్కడవున్న ఈ కొద్దిరోజులలో చూడగలిగిన ప్రతి అంశమూ కూడా, మనదేశాల సంబంధ బాంధవ్యాలు ఇకమీదట అభివృద్ధి చెందటం పరస్పర, బహుముఖ ప్రయోజనాలకు అనుగుణంగా నేనని స్పష్టపరిచింది. శాంతిని కాంక్షించే మన రెండుజాతుల స్నేహపూర్వకసహకారాలు ఉభయప్రజల యోగక్షేమాలకూ, ప్రపంచమంతటా శాంతి సంరక్షణకూ అనుగుణంగా దృఢమై, పెంపొందుతాయని ఆశిద్దాము."

భారతదేశపు కృషి

"శాంతిని కాపాడటంలో భారతదేశం అమూల్యమైన కృషి చేసిందని మేము భావిస్తున్నాము. భారతదేశము, మన మైత్రి, సోవియట్ రష్యా అన్యోన్యంగా చేసిన యత్నాలవల్ల కొరియాలో యుద్ధవిరమణ, ఇండోచైనాలో యుద్ధజ్వాలలను ఆర్పటం సాధ్యమైనాయి. మన మైత్రి ప్రపంచ రాజ్యసమితిలో న్యాయబద్ధమైన స్థానం ఇవ్వాలని భారతదేశం వాదిస్తున్న విషయాన్ని (హర్షధ్వనులు) సమర్థిస్తాను. మన ప్రయోజనాలనూ, జాతీయ ప్రయోజనాలనూ, న్యాయబద్ధమైన హక్కులనూ దృష్టిలో వుంచుకొని సమరసంగా పరిష్కరించుకోవాలని భారతదేశం సూచించింది."

"ఆసియా ఆఫ్రికా దేశాల ప్రజలు సహజీవనాన్ని పాటించటంలో భారతదేశం అదనుంచీ చాలా ముఖ్యమయిన పాత్ర వహించింది. ప్రపంచశాంతికి పోరాడటంలో అనుభవం గల భారతదేశం ప్రాముఖ్యాన్ని అధికంగా అందరూ వేయటం కష్టం పోలే అణు, ఉదజని అస్త్రాల నిషేధం, ఆయుధాల తగ్గింపు విషయంలోనూ, ప్రస్తుతం ఆయుధాల సంబంధంలో వినియోగపడుతున్న విస్తారమైన సంపదలను శాంతియుత నిర్మాణకార్యాలకు వినియోగించాలనే విషయంలోనూ భారతదేశం సహిస్తున్న పైఖరి మాకు తెలుసు. కాని మేము పూర్తిగా ఆమోదిస్తున్నాము."

కయ్యాలకోసం మైత్రివద్దు

"కయ్యానికి కాలు దువ్వే పైనికి మైత్రి బంధాలు పనికిరావనీ, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించటానికి సంప్రతింపులే సాధనం కావాలనీ నన్న చెప్పటానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సోవియట్ ప్రజలు ఎంతో మెచ్చుకొని గౌరవిస్తున్నారు."

"ఆయుధ విసర్జన, అణు ఉదజని అస్త్రాల నిషేధం సందర్భంలో ఏర్పడిన ప్రతిబంధకాలను పటాపంచలు చేయటానికి మేము చేసిన యత్నాలు ఇంతవరకూ ఫలితమైన ఫలితాల నివ్వనందుకు చాలా విచారిస్తున్నాము. పాశ్చాత్య దేశాలు అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాన్సు తమ చేదాడి ఆరంభించి తాము ప్రతిపాదించిన పాటినే ఇప్పుడు కాదు పొమ్మంటున్నాయి."

"ఆయుధ విసర్జన విషయంలో పాశ్చాత్యదేశాలు వెనక్కి పోతున్నాయని చెప్పక తప్పదు. కొత్త ప్రతిపాదనల ద్వారా వారు తమ విషయాన్ని కనీసం 10 ఏండ్లు వెనక్కు తీసుకుపోతున్నారు. ఏ మయినా అణు, ఉదజని అస్త్రాల నిషేధంతోసం, ఆయుధ విసర్జన సమస్య పరిష్కారంతోసం సోవియట్ ప్రభుత్వం తనవల్ల పైనదల్లా చేసి తీరుతుంది."

ఆచరణలో కొందరి పైఖరులు

"యూరప్ భద్రత సందర్భంలో కూడా, ఆచరణ దగ్గరికి వచ్చేసరికి కొన్నివర్గాలు జనీవా ధోరణిని అనుసరించటానికి విముఖత చూపటం విచారకరం. మనిలా సంధిని విస్తృతంచేసి, స్థిరపరచటానికి జరిగిన ప్రయత్నాలే ఇందుకు నిదర్శనం. పసిఫిక్, మధ్య ప్రాచ్యాలలో, భారతి, రష్యాల పరిహద్దుల సమీపంలో సైనిక ముసాయిదాలు ఏర్పరచటంకూడా ఇందుకునిదర్శనమే. ఈ పరిస్థితులలో శాంతికీ, అంతర్జాతీయ సహకారానికీ శత్రువులైనవారి తిరస్కారాలను జాగ్రత్తతో గమనించటం తన విధిఅని సోవియట్ ప్రభుత్వం భావిస్తున్నది."

శ్రీ కృష్చేవ్ ఇట్లా ప్రసంగించారు. రష్యా ఇటీవల ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎంతో ప్రగతిని సాధించింది. మా అనుభవాన్ని మీరు విమర్శిస్తయినా ఉపయోగించుకో దలిచేటట్లయితే, స్నేహితులవలె నిస్వార్థంగా, ఇష్టపూర్తిగా దానిని మీతో పంచుకోగలం. మాకు సాధ్యమైన అన్నివిధాలా మీకు సాయపడగలం. అందుకు సిద్ధంగా వున్నాము."

మేము ఆశించినదానికంటే అధికం

ఇక్కడి మా యెడ మీరు చూపిన ఆదరాభిమానాలు మేము ఆశించినదానికంటే చాలా అధికంగా వున్నాయి. భారతప్రజలు మనమ్మార్థిగా పెల్లడించే ఈ సంతోషం, స్నేహభావం ఇదంతా కూడా, సోవియట్ ప్రజలు తరతమ భేదంలేకుండా పరస్పర ప్రజలయెడా చూపించే నిర్వ్యాజమైన నిజమైన శ్రద్ధకు బహుమతి అని భావిస్తాము."

"మీ దేశంలో ఇంతవరకూ మేము వెళ్ళిన చోటనల్లా ప్రజలు 'భారతీయులూ రష్యన్లూ సోదరులు' అనే నినాదం చేయటం విన్నాము. ఈ నినాదం అనేకచోట్ల వ్రాసివుండటం చూశాము. మా ఆశయాలూ, మా కార్యక్రమాలూ యావత్తూ ఈ మాటలలో ఇమిడివుంది. వారివారి భాషలలోనూ, పోరాటంలోనూ భారత, రష్యాప్రజలు నిజంగా సోదరులే. ఇది నేటి పరిస్థితి తరతరాలూ ఇది ఇట్లాగే ఉండికలదు. స్వాతంత్ర్య ప్రియులూ, సమర్థులూ అయిన భారత మహాజనులకు సోవియట్ ప్రజల సాదర స్వాగతాన్ని మీకు అందచేస్తున్నాము."

భారత స్వాతంత్ర్యం

"భారతదేశం జాతీయ స్వాతంత్ర్యం సాధించటం చారిత్రకంగా గొప్ప ప్రాధాన్యం గల అంశం. భారత ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా అభివృద్ధి చెందటానికి మార్గం ఏర్పడిందని సోవియట్ ప్రజలు అత్యంత సంతృప్తితో, సంతోషంతో గుర్తించారు."

"ఏ దేశమైనా మరే దేశం నిజంగా స్వతంత్రంగా వుండాలంటే, తన ప్రజల శ్రేయస్సును కురక్షితం, సుస్థిరం చేయాలంటే, విదేశీ పెట్టుబడిమీద ఆధారపడి పనిచేయడం లేకుండా స్వంత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకోవడం అగత్యమని పాంచశీల పరిణామ మార్గమే ఋజువు చేసింది. బాగా అభివృద్ధి చెందని దేశాన్ని అణచివేసేందుకు పలువాదాలు అనుసరించే పద్ధతులు అనేక రకాలుగా వుంటాయని చారిత్రకానుభవం మాకు తున్నది. భారతదేశ నాయకులు దీనిని గ్రహించినట్లు భారతదేశ స్వాతంత్ర్యానికి ప్రమాదం ఎటునుంచి రాగలదో, అలాటి ప్రమాదాలకు వ్యతిరేకంగా ఎలాగు పోరాడుతున్నారో తెలుసు కున్నట్లు వారి మాటలు స్పష్టం చేస్తున్నాయి. అది మాకు సంతోషంగా వుంది."

కమ్యూనిజం ఎగుమతి చేయము

"ఇతర దేశాలకు కమ్యూనిజంభావాలను ఎగుమతి చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు మమ్మల్ని నిందించటం అరుదు కాదు. మమ్మల్ని గురించి బిలుద్దిహీనమైనవి ఇంకా ఎన్నో చెబుతూంటారు. పీడిత ప్రజలు పరదేశ నిరంకుశ ప్రభువుల దౌష్ట్యాన్ని తొలగించుకోవటానికి చేసే ప్రయత్నాల నన్నింటినీ రష్యా ప్రోద్బలంతో జరిగినట్లుగానే ప్రదర్శిస్తున్నారు." సోవియట్ ప్రజలు సామ్యవాదమార్గాన్ని నిర్దేశించుకొని, దాని సమర్థిస్తూ స్వీయాభివృద్ధిలో గొప్ప విజయం సాధించారు. కాని మరొక పురర్నిర్మాణం గురించి మాకు గల అభిప్రాయాలను అమోదించవలసిందని మేము ఎన్నడూ ఎవర్నీ ఒత్తిడి చేయలేదు. చేయటంలేదు. సోవియట్ యూనియన్‌పై ఈ అపకీర్తిని సృష్టిస్తున్న వెనకా అని అనిపించవచ్చు, అభివృద్ధి నిరోధకవర్గాలే అప్రతిష్ఠాకరమైన ఈ కాకమ్మకథలతో ప్రజలను చెదరగొట్టే యుద్ధోన్మాదం సృష్టించటానికి ప్రయత్నిస్తున్నారు."

"జారుప్రభువులను దించి చేసిన తర్వాత మా జీవితం ఎంతో అభివృద్ధి పరిచాం. 1955 లో పారిశ్రామిక ఉత్పత్తి 1913 లో కంటే 7 రెట్లు పెరిగింది. నిత్యావసరవస్తువుల ఉత్పత్తి 11 రెట్లు, విద్యుదుత్పత్తి 86 రెట్లు, యంత్రనిర్మాణం 16 రెట్లు పెరిగాయి. మా ప్రభుత్వం పరిశ్రమలతోబాటు వ్యవసాయాన్ని కూడా అభివృద్ధి చేస్తూంది. 'సమష్టి క్షేత్రాలలో చేరిన రైతులు యంత్రాల సహాయంతో వ్యవసాయోత్పత్తిని హెచ్చించటంలో చెప్పుకోదగిన విజయాలు సాధించారు."

"రష్యా పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందివున్నది. సాంకేతికంగా అత్యంత అభివృద్ధిని సాధించిన పెట్టుబడిదారీ దేశాలకు దీటుఅయిన ఆర్థిక స్థాయికి చేరింది. జాతులకూ అంతా మాటికి డబ్బాఆరుమందివిరక్తరుకుతులు. ఈవాదు నిరక్షరాస్యత అనేది లేనే లేదు."

"అయినా ఇంకా మాదేశం 'స్వర్గం' కాదనేది నిజం. ఇంకా ఎన్నో లోటుపాట్లు వున్నాయి. అని మాకు తెలుసు. వాటిని తొలగించటానికి కాయశక్తులా ప్రయత్నిస్తాం."

మాప్రధానిని మీరు బాగా ఆదరించారు

ఉపాధ్యాయుడు డాక్టరు రాధాకృష్ణన్ సోవియట్ నాయకులకు స్వాగతం చెబుతూ ఇట్లా అన్నారు' మా ప్రధాన మంత్రి మీదేశం వచ్చినప్పుడు మీరూ మీ ప్రజలూ ఇచ్చిన ఘన స్వాగతము, చూపిన అపార ఆదరాభిమానాలు మమ్మల్ని చాలా సంతోషపరిచాయి. మా దేశస్థులకు సోవియట్ ప్రజలంటే ఎంత ఆదరము, ఎంత స్నేహభావము వుందో 'మీకు స్వక్తమయేవుంటుంది. మాతరం వారికి 1917 నుంచీ రష్యన్ మహావిప్లవ ప్రగతిని పరికించే భాగ్యం లభించింది. ఆ విప్లవం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా జరిగింది."

"ప్రస్తుతం మార్క్సిస్టు సిద్ధాంతాలనూ, లెనిన్ సూత్రాలనూ, అంతకంటే మహా తరగతి కి వంతులయిన ఘటనలకు పరిపక్వత చేయబోవటం అసంగతంగా వుంటుంది. భారతదేశం ఇప్పుడు తన సమాజాన్ని సామ్యవాద పరిధిలో పునర్నిర్మించుకోవటానికి ప్రయత్నిస్తున్నది సామ్యవాదంఅనేదిఅనివార్యమయినట్టిదనీ, కనుక ప్రతిదేశమూ ఆఖరుకు ఆక్కడికే చేరతాయనీ లెనిన్ అని వున్నారు. భారతదేశం శాంతియుత, అహింసాత్మక మార్గాన సామ్యవాద సరళిసమాజ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నది. ఇతరదేశాలు సామ్యవాద సరళిలోకి రావటానికి కొన్నితరాలు పట్టింది. అన్నిదేశాలూ ఒకేమార్గాన అందుకు ప్రయత్నించవు కూడాను."

"రష్యా వివిధ రంగాలలో గడించిన అనుభవాన్ని మాఆక్కరకు వినియోగించుకోవచ్చునని మీరుఇచ్చిన ధరతి సాకు కృతజ్ఞులము. కాని ఒకదేశ సౌభాగ్యం దాని స్వతంత్ర శక్తిపైన, దాని నైతిక శీలంపైనా, అన్యోన్య సహకారంతో, నిర్మాణాత్మకంగా కృషి చేయటానికి దానికిగల సామర్థ్యంపైనా మాత్రమే ఆధారపడి వుంటుందని మా దేశస్థులకు జ్ఞాపకం చేయదలుస్తున్నాను. విదేశీ సహాయంతో ఏదేశము పర్విల్లజాలదు."

"పంచశీల అనేది కుక్క సమాసం కాదు. జనం, దేవంగల సిద్ధాంతాలతో కూడినట్టిది. ఆసిద్ధాంతాలు మాకు ఇష్టమేనని నోటిమాటగా అంటేకాదు. ఆచరణలో కాదని అనుసరించితేనే ఫలితం వుంటుంది."

"ఈవాదు మార్పుపట్టిన ఆసియాలలో కనిపించే ఆయుధాల పంపిణీనూ, ఇతర ప్రాంతాలలోని పరిస్థితులనూ చూస్తుంటే మనపరిస్థితిని ఇక ఎంత మార్గ నిర్దేశకం కాని అవసరాలకు పోనివ్వకూడదు. పరిస్థితి ఇంకా విషమించకుండా ప్రపంచం యుద్ధజ్వాలల్లో పడిపోకుండా తాత్పర్యవశాన శాంతిపరుగులు తీయటంలో అందరికీ తెలిపింది. అందుకు బాధ్యులయిన వారు బాధ్యులయిన నాయకులుగా కాక, పిచ్చివారుగా చరిత్రలో నిలిచిపోతారు."

నాగరికత పంరక్షణకూ, శాంతి, సంస్థాపనకూ జరిగే కృషికి భారత ప్రజల, ప్రభుత్వ నిరంతర సహకారం సోవియట్ ప్రభుత్వానికి, ప్రజలకూ వుండగలదని నేను హామీ ఇస్తున్నాను."

పార్లమెంటు సభల సందర్శనం

సోవియట్ నాయకులు ఈ ముఖ్యాస్థానం లోక్ సభకూ, రాజ్యసభకూ వెళ్ళి కాసేపు కూర్చొని చర్చలు పరిశీలించారు. పార్లమెంటరీవ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వీరి వెంట వుండి అన్నీ చూపించారు. సభలలో ఎవరు ఎక్కడ కూర్చుంటారు అని వారు అడిగి తెలుసుకొన్నారు.

పోప్‌కు క్రీస్తు సాక్షాత్కారం

నిజమేనని వాటికన్ ప్రకటన

వాటికన్ సిటీ, నవం 21: వివాదాస్పదంగా ప్రస్తుతపు పోప్‌పయస్ లోకగ్రస్తుడై ఉన్నప్పుడు ఏసుక్రీస్తు పాదాక్రాంతుడయిన మాట నిజమేనని ఇటాలియన్ వాటికన్ అధికారులు ధృవపరిచారు.

మూర్తి పాదాక్రాంతమైనప్పుడు పోప్ పూర్తి జాగ్రదవస్థలోనే ఉన్నారనీ, అది కలకూడా కాదనీ క్రిందటివారం ఒక ఇటాలియన్ వారపత్రిక ప్రకటించింది. ఏసుక్రీస్తు మధురమూర్తి కయ్యా ప్రక్కన వచ్చి నిలబడినట్లు పోప్‌కు పాదాక్రాంతమయిందట. ఆ మరువాటి మంచే పోప్‌కు రోగం మళ్లీ త్వరలోనే స్వస్థత చేకూరింది. రోగి విషమావస్థలో ఉన్నప్పుడు మృత్యువు తప్పదని భావించి "నా మృత్యు వాసన్నమైన ఈ ఘడియలో నన్ను సేవిద్దకు పిల్చుకొనుము" అంటూ పోప్ ప్రార్థించినప్పుడు క్రీస్తు పాదాక్రాంతుడయితే క్రీస్తు, రోగిని తన వద్దకి తీసుకుపోవాలని పాదాక్రాంతుడు చేయబడట; రోగికి బాధ వసపరుచుట చేయకూడదని వచ్చాడట. కాను మూసివది కలకాదని, ప్రత్యక్ష పాదాక్రాంతమేనని పోప్‌కు దృఢంగా తెలుసునట. మరువాడు, ప్రమాదం ఆపన్నమయిందని అందరూ భావించినప్పుడు పోప్ అద్భుతంగా కోలుకున్నారట.

ఉపాధ్యాయులను ఎక్కువచేస్తే నిరుద్యోగం తగ్గుతుందా?

ప్రస్తుత విద్యావిధానంవల్ల ఇంకా ఎక్కువవుతుందని వినోబాజీ హెచ్చరిక

రాయపుసాలెం, నవంబరు 17: "నేటి విద్యావిధానము నిరుద్యోగ సమస్యకు కారణం. ఈ విషయం మరచిపోయి నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ఇంకా ఎక్కువ మంది ఉపాధ్యాయులను తయారుచెయ్యడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నారు ఇంకా ఎక్కువ మంది ఉపాధ్యాయులను తయారుచేస్తున్నామంటే నిరుద్యోగులను ఎక్కువ చేస్తున్నామని గ్రహించాలి" అని ఆచార్య వినోబాభావే నేడు ఇక్కడి హెచ్చరించారు.

ఈ గ్రామంలో 10 మంది దాతలు 18 ఎకరాల 10 సెంట్ల భూమి భూదాన యజ్ఞానికి ఇచ్చారు.

ప్రార్థనానంతర సమావేశంలో ప్రసంగిస్తూ ఆచార్య భావే ఇట్లా చెప్పారు: "విద్యా భ్యాసంలో కొంచెంసేపు మాత్రమే పాఠాలు చదివేందుకు ప్రత్యేకించి మిగతా కాలమంతా విద్యార్థులకు కఠినపరిశ్రమ నేర్పాలి పరిశ్రమచేయడంలో విద్యార్థులకు గౌరవభావంఅలవరచాలి. భారతదేశ ప్రాచీన సంస్కృతి, ప్రాపంచిక విషయాలపని విద్యాబోధన లో అధిక ప్రాముఖ్యత నివ్వాలి

స్వాతంత్ర్యమంటే

"స్వాతంత్ర్యం వచ్చిందంటే మన ఇంటిని మనం సరిదిద్దుకుంటే చాలు లభించిందన్నమాట. స్వాతంత్ర్యం వచ్చిందని ఆత్మహత్య చేసుకోవడం విజ్ఞతకూడా జ్ఞానుల బోధనల ననుసరించి చక్కగా వ్యవహరిస్తేనే స్వాతంత్ర్యంవల్ల మంచి ఫలితాలు వస్తవి.

"స్వాతంత్ర్యం ఉన్నదని అమృతాన్ని ఇచ్చే గోదావరినీటిలో పొగాకు కండించి పీడీలు తాగితే రోగాలు ఎక్కువవుతవి. జ్ఞానుల ప్రబోధాల ప్రకారం పొరపాట్లను సరిదిద్దుకోవాలి. ప్రజాప్రభుత్వంలో చింతనకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలి. జ్ఞానం లేనివాడు సుఖపడతాడు.

"సరాజ్యంలో పైనా మనం ఎన్నుకున్నవారు మనచెప్పు చేతలలో లేక పోతే అది బానిసత్వమే అవుతుంది. 'ప్రభుత్వం' అనే మాటకు బదులు 'సేవకత్వం' అనే పద్ధాన్ని వాడుదాం సమంజసం."

ఆతరువాత గ్రామ స్వరాజ్యం అంటే యేమిటో వివరిస్తూ పంచాయతీలకు నిమర్శించారు పాధారణంగా గ్రామంలోకల్లా లో భూలైన జాతి గ్రామ పంచాయతీలకు అధ్యక్షులు అవుతున్నారని వివరించారు గ్రామస్తులందరూ సమైక్యంగా పనిచేసుకొని పండించి, అనుభవించడమే ఉత్తమ పద్ధతిఅని వివరించారు.

కార్యకర్తలకు ఆచార్యభావే ఇట్లా హితవు చెప్పారు: "మన్ను తృప్తిపరచడానికి కార్యకర్తలుఏదో విధంగాభూమి సేకరించి ఇవ్వాలని నేను కోరడంలేదు సమాజంలో శాంతియుత విప్లవానికి బీజాలు నాటాలి.

"దేవి భాగవతం, భవిష్యత్ పురాణం అనకుండా నేటి కాలపు మార్క్స్ పురాణమీ వాడు నిరుపయోగమయింది. శాంతి అవసరాన్ని అందరూ గుర్తించుకున్నారు. గ్రామాల పునర్నిర్మాణం మీదనే ప్రపంచశాంతి ఆధారపడి ఉన్నది. భూదానమనే పుణ్యాదులపై గ్రామ రాజ్యాలనే గోడలతో స్వాతంత్ర్యమనే కప్పుతో సమాజ మందిరాన్ని నిర్మించాలి."

పుల్లేటికుర్రు, నవంబరు 19: "రాజులు, దర్పపర్తులు పరిపాలన చేసే రోజులలో ప్రభుత్వం చేసే మంచి చెడులకు ప్రభుత్వానికే బాధ్యత. మనదాడు అట్లాకాదు. ప్రభుత్వమంటే ప్రజా ప్రతినిధులు. ప్రతినిధులు చేసే మంచి చెడులకు బాధ్యత ప్రజలదే. కనుక మంచివారిని ఎన్నుకోవాలి. మంచివారిని ఎన్నుకోవాలంటే మంచి మనం మంచివాళ్లం కావాలి." అని ఆచార్య వినోబా భావే ఇక్కడ అన్నారు.

ఈ గ్రామంలో 27 మంది దాతలు 15 ఎకరాల 10 సెంట్ల భూమి భూదాన యజ్ఞానికి విరాళంగా ఇచ్చారు.

శ్రీ కొండేపూడి శ్రీ కాసుమూర్తి, శ్రీ పి. సూర్యప్రకాశరావు ఆచార్య భావే బృందానికి స్వాగతమిచ్చారు.

గ్రామం చిన్నదే అయినా పొదుపు కాలం జరిగిన పథకం కాలా మంత్రం అన్నారు. వినోబాజీ పథకం కార్యక్రమం శ్రీ పొన్నాడ కామయంత్రుడు ప్రసంగించారు.

ఆచార్యభావే ప్ర

బొంబయి మినహా మహారాష్ట్ర

1 వ పేజీ 1 వ కాలం తరువాయి

ముల్కీ సూత్రాన్ని తీర్మానాన్ని బలపరచడం మాకు సమ్మతం కాదు" అని శ్రీ వి. వి. గిరియే నేడు బొంబాయి రాష్ట్రం శాసనసభలో ఉద్ఘాటించారు. ఈయన కాంగ్రెస్ పార్టీలో సభ్యుడు.

సభలో ఒకరు "మరాఠ అంటే అర్థం ఏమి"టన్నారు. శ్రీ గిరియే 'మహారాష్ట్రియం' అని సమాధానం చెప్పారు.

బొంబాయి శాసనసభలో కాంగ్రెస్ సభ్యులు ఈ తీర్మానాన్ని గురించి స్వాతంత్ర్యంగా మాట్లాడే అధికారం వున్నదా, లేదా అన్నది ఒక సమస్య అయిపోయింది. శ్రీ మొరార్జీ "అలాటి అధికారం లేదు. ఓటు చెయ్యకుండా వుండే అధికారం మాత్రం వున్నది" అన్నారు.

కాని మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గవగిరికర్ సభ్యులకు మాట్లాడే హక్కు వున్నదని, అధిష్ఠానవర్గం ఆ హక్కులను గుర్తించిందని, అయితే తీర్మానానికి విరుద్ధంగా ఓటు చెయడం మనికాదని ఆ అధిష్ఠానవర్గం భావిస్తున్నదని తెలుపుతున్నారు. ఇది ఏ మాత్రం అందో తెలియదు.

శాసనసభ్యుల రాజీనామా యత్నం

అధిష్ఠానవర్గామోదానికి పంపాలని నిర్ణయం

బొంబాయి, నవంబరు 21: బొంబాయి విధానసభ కాంగ్రెసు పక్షంలోని మహారాష్ట్ర సభ్యులు 104 మంది, విధాన సభలో తమ స్థానాలకు రాజీనామా లేఖలు వ్రాసి వాటిని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అందచేశారు.

బొంబాయి నగర నియోజక స్థానాలనుంచి విధానసభకు ఎన్నిక అయిన ఆరుగురు మహారాష్ట్రులు కూడా ఇట్లాగే రాజీనామా పత్రాలు వ్రాసి, వాటిని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అందచేశారు.

ఈ రాజీనామా లేఖలు వ్రాసిన వారిలో 10 మంది మాత్రం కౌన్సిలు సభ్యులు. మిగతా వారు విధానసభ సభ్యులు. వీరిలో మంత్రులు, ఉపమంత్రులు కూడా వున్నారు.

ముందు అధిష్ఠానవర్గం ఆమోదించాలి

ఈ రాజీనామాలను కాంగ్రెసు కేంద్రపార్లమెంటరీ బోర్డుకు పంపించే మని ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి. ఆ బోర్డు ఈ తర్వాత అనుమతి నిస్తే అప్పుడు ఈ రాజీనామాలను విధానసభ సభాపతికి, కౌన్సిల్ అధ్యక్షునికి పంపుతారు.

విధానసభ కాంగ్రెసు తమంలోని మహారాష్ట్ర సభ్యులు నేడు రిపబ్లిక్ మంత్రి శ్రీ వి. ఎస్. హీరే ఇంట్లో సమావేశమైనారు. అప్పుడు విధానసభలో మూడు రాష్ట్రాల నిర్మాణాన్ని బొంబాయి గార్డులు వ్యతిరేకించడం గురించి చర్చించినట్లు శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

పదిన్నరకుందట్లో బొంబాయి గార్డుల దళాలను నిర్మించడానికి గాను రేపు నగర ప్రతినిధులు సభ ఒక టి జరుపుతున్నారు.

కాడీయాలు నగరాన్ని ఒకరకపు తెస్తూవుంటే నగరవాసులు చేతులు ముడుచుకుంటూడం పొరపాటు అని శ్రీ పాటిల్ అన్నారు.

బొంబాయికి అదనపు పోలీసు బలాలు

బరోడా, నవంబరు 23. బొంబాయి రాష్ట్రంలో వివిధ జిల్లాలనుంచి బొంబాయి నగరానికి పోలీసు బలాలను పంపుతున్నారు.

బరోడానుంచి నిన్న రాత్రి రెండు వందలమంది పోలీసు అధికారులు, పోలీసులు ఎక్స్‌ప్రెస్‌లో బొంబాయి వెళ్లారు.

నిన్న టిడాబ్మా జిల్లా, రేవు ఎల్లుండి పోలియట్ కాయకులు బొంబాయి వస్తున్నందువల్ల ఈ పోలీసు బలాలను అదనంగా రప్పించుకొంటున్నారు.

సుజరాత్ నుంచి ఉదయం ఒక పోలీసు దళం బొంబాయి చేరింది.

పూనా పోలాపూరిలలో హర్తాళ్

పూనా, నవంబరు 22: నిన్న బొంబాయిలో పోలీసుల తుపాకి కాల్పుల పట్ల నిరసన మాడ్రకం గా పూనా నగరంలో ఉదయం నుంచి హర్తాళ్ జరుగుతోంది.

పూనా, కిర్కీ, పింప్రీ లలోని పెద్ద, ఆయుధ నిర్మాణ కేంద్రాలన్నిటిలోనూ పనిలియన్ ఉద్యోగులందరూ ఇవాళ మధ్యాహ్న వికల్పం కార్యాలయాలు విడిచిపెట్టి పోయారు. నగరంలో హోటళ్లన్నీ మూసివేయబడినాయి. ఉన్న ఒక్క టెస్ట్‌టైల్ మిల్లుకూడా మూసి ఉంది, అన్ని బజార్లు, షాపులు మూసివేశారు. విద్యాలయాలన్నీ మూసివేశారు.

సమ్మె చేయవలసిందని పూనా నగర వాసులకు మేయరు శ్రీ వి. యన్. పవన్, అన్ని రాజకీయ పక్షాల కాయకులు విజ్ఞప్తి చేశారు.

నగరం అంతటా సమ్మె అత్యంతం తగ్గా జరుగుతోంది.

బొంబాయి కాల్పులపట్ల నిరసన ప్రకటించడానికి అన్ని పార్టీలూ కలిసి శాంతికాలం శనివార్‌వాడ మైదానంలో పెద్ద బహిరంగసభ జరుపుతున్నారు.

కిర్కీలో సమ్మెచేసిన 20 వేల మంది ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపి, తరువాత కిర్కీ బజారులో బహిరంగ సభ జరిపి బొంబాయి కాల్పులను తీవ్రంగా నిరసిస్తూ, బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నిర్మించాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

షోలాపూర్‌లో

షోలాపూర్, నవంబరు 22: బొంబాయి కాల్పులపట్ల నిరసన మాడ్రకంగా ఇక్కడ మిల్లుకార్మికులందరూ ఇవాళ సమ్మెచేస్తున్నారు. బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నిర్మించాలని నినాదాలు చేస్తూ నగర వీధులలో ఊరేగింపు జరిపారు. పోలీసు బందోబస్తు నిరిమిగా ఏర్పాటయింది.

అధిష్ఠానవర్గమే పరిష్కరించాలి

1 వ పేజీ 4 వ కాలం తరువాయి

నాన్ని వ్యతిరేకించడం లేదు."

పునర్వ్యవస్థీకరణ తీర్మానం ముసాయిదా

తేదీ 25 వ తేదీన శాసనసభలో రాష్ట్రాలపునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికపై ప్రతిపాదించే తీర్మానం ముసాయిదాను ఆంధ్ర మంత్రివర్గం నేటి మధ్యాహ్నం చర్చిస్తారు.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ సత్యనారాయణ రాజుగారు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారినీ, తదితర మంత్రులనూ నేడు కలుసుకుని విశాలాంధ్ర నిర్మాణంగురించి ఢిల్లీలో జరిగిన సమాలోచనలను వారికి ఎరుక పరచారు.

కాడీయాలు నగరాన్ని ఒకరకపు తెస్తూవుంటే నగరవాసులు చేతులు ముడుచుకుంటూడం పొరపాటు అని శ్రీ పాటిల్ అన్నారు.

బొంబాయి కాల్పులతో 11 మంది మరణం

పోలీసులతోసహా 266 మందికి గాయాలు: 405 అరెస్టులు

సంయుక్త మహారాష్ట్రకోసం దౌర్జన్య వాదులు చేసిన తతంగం ఫలితం

బొంబాయి, నవంబరు 21: బొంబాయిలో నేటి పోలీసు కాల్పులు, సమ్మెదారుల దౌర్జన్య దర్యల ఫలితంగా 11 మంది దుర్మరణం పాలైనారనీ, మొత్తం 266 మందికి గాయాలు తగిలాయనీ పోలీసు అధికారులు ఇవాళ రాత్రి పది గంటలకు తెలిసిన అందనాలనుబట్టి ప్రకటించారు.

56 మంది తుపాకి కాల్పులవల్ల గాయపడ్డారు. మిగిలినవారికి రాళ్లదెబ్బలు, లాఠీదెబ్బలు తగిలాయి. వీరిలో 11 మంది పోలీసు ఉద్యోగులు, 9 మంది పోలీసులు, 28 మంది హోంగార్డు లున్నారు.

జీపులూ, ట్రాములపైనా, పోలీసులపైనా రాళ్లు గుప్పి కల్లోలం రెచ్చగొట్టినవారిపైన పోలీసులు అనేకసార్లు తుపాకీ కాల్పుల, లాఠీచార్జి, బాష్పగోళాయుధ్రప్రయోగం చెయ్యవలసివచ్చింది.

ఉత్తరబొంబాయి కార్మిక కేంద్రములో ఒక పోలీసుచౌకీ దగ్ధంచేశారు ఎనిమిది బస్సులు, ఒక లారీ దగ్ధమైపోయాయి.

మొత్తం 405 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

చనిపోయిన పదిమందిలో నలుగురు కాన్పిల్ పోలీసుకు 200 గజాల లోపల పొరపాటుచేసి పడ్డ మరణించారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బొంబాయిలో నేటి దుష్పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రదేశాలు మానుకుని పోలియట్ అభిమానులు నగరవాసులు యథోచితంగా సహకారం చెయ్యాలని ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ విజ్ఞప్తిచేశారు. భారత దేశం శాంతి అహింసలద్వారా స్వాతంత్ర్యం గడించిందనీ, ప్రపంచశాంతి పాధిపతి దీనిని సమర్థించిందనీ, మరిచిపోదగని నగర వాసులను శ్రీ దేశాయ్ అరించారు.

ఆహ్వానసంఘాధ్యక్షులైనబొంబాయి మేయరు శ్రీ ఘాటలు, కమ్యూనిస్టుబాయ కడం శ్రీ జాంగ్‌కూడా నగరవాసులకు విజ్ఞప్తులుచేశారు.

ముంబయి పోలీసు అధికారులు నేడు మొత్తం 8 బస్సుల వగ్గమైనా యనీ, 160 బస్సులు, 15 ట్రాములకు కొంత నష్టం సంభవించిందనీ ప్రకటించారు. మొత్తంనష్టం లక్షలు అవుతుందని అంచనా వేశారు.

పాటిల్ ఉపాయం

ఇవాళ సంభవించినటువంటి కల్లోలాలనుంచి బొంబాయి నగరవాసుల ఆస్తులను, ప్రాణాలను కాపాడుకోవడానికి "బొంబాయి గార్డుల" దళాలను నిర్మించడానికి ఆలోచిస్తున్నట్లు శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

పదిన్నరకుందట్లో బొంబాయి గార్డుల దళాలను నిర్మించడానికి గాను రేపు నగర ప్రతినిధులు సభ ఒక టి జరుపుతున్నారు.

కాడీయాలు నగరాన్ని ఒకరకపు తెస్తూవుంటే నగరవాసులు చేతులు ముడుచుకుంటూడం పొరపాటు అని శ్రీ పాటిల్ అన్నారు.

బొంబాయికి అదనపు పోలీసు బలాలు

బరోడా, నవంబరు 23. బొంబాయి రాష్ట్రంలో వివిధ జిల్లాలనుంచి బొంబాయి నగరానికి పోలీసు బలాలను పంపుతున్నారు.

బరోడానుంచి నిన్న రాత్రి రెండు వందలమంది పోలీసు అధికారులు, పోలీసులు ఎక్స్‌ప్రెస్‌లో బొంబాయి వెళ్లారు.

నిన్న టిడాబ్మా జిల్లా, రేవు ఎల్లుండి పోలియట్ కాయకులు బొంబాయి వస్తున్నందువల్ల ఈ పోలీసు బలాలను అదనంగా రప్పించుకొంటున్నారు.

సుజరాత్ నుంచి ఉదయం ఒక పోలీసుదళం బొంబాయి చేరింది.

పూనా పోలాపూరిలలో హర్తాళ్

పూనా, నవంబరు 22: నిన్న బొంబాయిలో పోలీసుల తుపాకి కాల్పుల పట్ల నిరసన మాడ్రకంగా పూనా నగరంలో ఉదయం నుంచి హర్తాళ్ జరుగుతోంది.

పూనా, కిర్కీ, పింప్రీ లలోని పెద్ద, ఆయుధ నిర్మాణ కేంద్రాలన్నిటిలోనూ పనిలియన్ ఉద్యోగులందరూ ఇవాళ మధ్యాహ్న వికల్పం కార్యాలయాలు విడిచిపెట్టి పోయారు. నగరంలో హోటళ్లన్నీ మూసివేయబడినాయి. ఉన్న ఒక్క టెస్ట్‌టైల్ మిల్లుకూడా మూసి ఉంది, అన్ని బజార్లు, షాపులు మూసివేశారు. విద్యాలయాలన్నీ మూసివేశారు.

సమ్మె చేయవలసిందని పూనా నగరవాసులకు మేయరు శ్రీ వి. యన్. పవన్, అన్ని రాజకీయ పక్షాల కాయకులు విజ్ఞప్తి చేశారు.

నగరం అంతటా సమ్మె అత్యంతం తగ్గా జరుగుతోంది.

బొంబాయి కాల్పులపట్ల నిరసన ప్రకటించడానికి అన్ని పార్టీలూ కలిసి శాంతికాలం శనివార్‌వాడ మైదానంలో పెద్ద బహిరంగసభ జరుపుతున్నారు.

కిర్కీలో సమ్మెచేసిన 20 వేల మంది ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపి, తరువాత కిర్కీ బజారులో బహిరంగ సభ జరిపి బొంబాయి కాల్పులను తీవ్రంగా నిరసిస్తూ, బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నిర్మించాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

షోలాపూర్‌లో

షోలాపూర్, నవంబరు 22: బొంబాయి కాల్పులపట్ల నిరసన మాడ్రకంగా ఇక్కడ మిల్లుకార్మికులందరూ ఇవాళ సమ్మెచేస్తున్నారు. బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నిర్మించాలని నినాదాలు చేస్తూ నగర వీధులలో ఊరేగింపు జరిపారు. పోలీసు బందోబస్తు నిరిమిగా ఏర్పాటయింది.

అధిష్ఠానవర్గమే పరిష్కరించాలి

1 వ పేజీ 4 వ కాలం తరువాయి

నాన్ని వ్యతిరేకించడం లేదు."

పునర్వ్యవస్థీకరణ తీర్మానం ముసాయిదా

తేదీ 25 వ తేదీన శాసనసభలో రాష్ట్రాలపునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికపై ప్రతిపాదించే తీర్మానం ముసాయిదాను ఆంధ్ర మంత్రివర్గం నేటి మధ్యాహ్నం చర్చిస్తారు.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ సత్యనారాయణ రాజుగారు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారినీ, తదితర మంత్రులనూ నేడు కలుసుకుని విశాలాంధ్ర నిర్మాణంగురించి ఢిల్లీలో జరిగిన సమాలోచనలను వారికి ఎరుక పరచారు.

రాజధాని హైకోర్టు హైద్రాబాదులోనే

న్యాయవాదుల విజ్ఞప్తి

కర్నూలు, నవంబర్ 23: విశాలాంధ్ర రాజధాని హైకోర్టు హైద్రాబాదు నగరంలోనే ఏర్పాటు చెయ్యాలని హైకోర్టు న్యాయవాదుల తరఫున ఒక రాయబారవర్గం ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ పిలం సంతేపరెడ్డి, ప్రణాళికమంత్రి కళా వెంటరావుగారలకు విజ్ఞప్తిచేశారు.

కర్నూలు పోనుగుందరంగారి నాయకత్వాన శ్రీయుతులు కొమరాజు కృష్ణమూర్తి, వల్లా కొండయ్య, పి. ఆర్. రామచంద్రరావుగారలు ఈ రాయబార వర్గంలో పాల్గొన్నారు.

రాజధాని హైకోర్టులను హైద్రాబాదులోనే ఏర్పాటు చెయ్యాలని అభ్యర్థిస్తూ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఇటీవల చేసిన తీర్మానం ప్రతిని వారు మంత్రులకు ఇచ్చారు.

గుంటూరులో లేదా మరో ప్రాంతంలో హైకోర్టు శాఖా న్యాయస్థానాన్ని ఏర్పాటు చెయ్యాలని కొందరు చేస్తున్న సూచనను వారు తీవ్రంగా నిరసించారు. హైద్రాబాదులో కాకుండా వేరొక ప్రదేశాన హైకోర్టుకు శాఖగా న్యాయస్థానాన్ని (హైకోర్టు విభాగం) ఏర్పాటుచేస్తే న్యాయ నిర్వహణకు చెడుకు కలుగుతుందని వివరించారు. అటువంటి ఏర్పాటు కేవలం న్యాయవాదులకూ, కక్షిదారులకు తిరగడమే పనిగా పెట్టుకున్నవారికి మాత్రమే ప్రయోజనం కలిగిస్తుందని వివరంగా విమర్శించారు.

ఢిల్లీకి చెన్నారెడ్డిగారి ప్రయాణం

హైద్రాబాదు, నవంబరు 23: హైద్రాబాదు వ్యవసాయ మంత్రి, ప్రత్యేక తెలంగాణావాదుల తరఫున డా॥ చెన్నారెడ్డి గారు కాంగ్రెసు అగ్రనాయకులతో మాట్లాడడానికి నిన్న ఢిల్లీ వెళ్లారు.

వారసత్వం బిల్లుపై చర్చ

1 వ పేజీ 5 వ కాలం తరువాయి

మార్పుడంతోనూ పట్టువదలక కృషిచేయవలసిందని, అతని ఇప్పుడు జరగకపోతే, అనంతరం ఇక జరగదని అయిన భావిస్తున్నారు.

శ్రీమతి లీలావతీ మున్షీ మాటాడుతూ బిల్లులో పనుక్షి పరిశీలక సంఘం చేసిన సవరణలు కొన్ని ముఖ్యమైనవని అన్నారు. అక్రమ సంతానానికి తండ్రి ఆస్తిలో హక్కును ఇవ్వడం కూడదన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో సమాన మైన హక్కును ఇవ్వడం కుంచితమనీ, సంఘం అందుకు పరిపక్వమై వున్నదా అని శ్రీమతి మున్షి ప్రశ్నించారు.

నేడు ఈ చర్చలో శ్రీ ఎన్. ప్రసాదరావు, కా॥ పి. సి. మైత్రా, కా॥ పి. వి. కాణే, శ్రీ కె. డి. మాలవీయ, కా॥ పి. కుమారయన్, ఆచార్య నిన్ కర్, శ్రీ పృథ్వీరాజ్ కపూర్ ప్రభృతులు పాల్గొన్నారు. కా॥ కాణే పరిశీలక సంఘం ఈ బిల్లును జాగ్రత్తగా చదివిందని, అంతా తెరచాటు వ్యవహారం వద్దనిగా వున్నదని వివరించారు.

పత్రికల పుస్తకాల రిజిస్ట్రేషన్

లోక్ సభలో నేడు ప్రశ్నోత్తరాలు పూర్తి అయిన అనంతరం సమాచార మంత్రి కా॥ బి. వి. కేస్కర్ పత్రికలు, పుస్తకాల రిజిస్ట్రేషన్ (సవరణ) బిల్లును ప్రతిపాదించారు.

ఈ బిల్లును అనుసరించి పత్రికలను, పుస్తకాలనురిజిస్ట్రేషన్ చేయడానికి సంబంధించిన లెక్కలను పరిశుభ్రపరచడానికి ఒక వ్యవస్థను నెలకొల్పుతారు.

బిల్లును ప్రవేశపెడుతూ, దీన్ని కామన్ కమిషన్ విశాఖపట్నపు సవరించి తయారు చేశామని, 1867లో తయారైన ఒక శాసనం ఇటీవలి వుందిగాని, అది కాలాతీతమై పోయినందువల్ల ఇప్పుడు సవరణ బిల్లును తెస్తున్నామని కా॥ కేస్కర్ వివరించారు.

చర్చలో పాల్గొన్నవారు ఇందులో మూడు ముఖ్య అంశాలను గూర్చి మాట్లాడారు. (1) ఈ బిల్లులో కాస్త సంక్షిప్తతను గూడా చేర్చాలి. (2) పత్రికల కాపీ పుస్తకాల ఆదేశ అధికారం రిజిస్ట్రారు కు వుండాలి. (3) చిన్న పత్రికలకు, పెద్ద పత్రికలకు మధ్య వ్యత్యాసం పాటించాలి.

మంత్రి సమాధానమిస్తూ కార్యాన్ని వ్యవస్థపరిచడంకొరకే, ఈ బిల్లులో చేర్పు లేదని తెలియచేశారు. కార్మిక సంఘాల బిల్లు కాపీనంకొరకూ, ఈ కార్యాన్ని వ్యవస్థపరిచడంకూడా ఈ బిల్లు క్రింద సాధ్యపడుతుంది అని హామీ యిచ్చారు.

ఇక కార్యాపత్రికల కాపీనకాపీల ఆదేశ అధికారం ఇప్పుడు ప్రభుత్వానికి లేదని, అందువల్ల రిజిస్ట్రార్లకు అలాటి అధికారాలను ప్రసాదించాలని చెప్పారు.

అనంతరం అంశంవారీ చర్చ ప్రారంభమైంది. చర్చ పూర్తి కాకపోయింది. కా॥ లంకసుందరం, ఆచార్య హీరేన్ ముఖర్జీ, శ్రీ గురుపాద స్వామి, శ్రీ టి. ఎన్. సింగ్, శ్రీ ఎస్. ఎస్. కాన్, శ్రీ పంజాబ్ లాల్ శర్మ, శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీ యు. ఎం. త్రివేది, మాట్లాడారు. తర్వాత బిల్లును ఆమోదించారు.

అప్పుకం పన్ను వసూలు కోసం కట్టుదిట్టం

బిల్లుప్రకటన: అక్రమాలు చేసేవారికి శిక్షలు

కర్నూలు, నవంబరు 21: అప్పుకం మొత్తాల లెక్కలను దాచినా, పూర్తి వివరాలను ఇవ్వకపోయినా, తప్పుడు లెక్కలను సమర్పించినా శిక్షించడానికి వీలుగా ఆంధ్ర ప్రభుత్వం ఒక బిల్లును తయారుచేసింది.

బిల్లులో అంశాలను అతిక్రమిస్తే శిక్షించడానికి పూర్తి పన్నును వసూలు చెయ్యడానికిగూడా బిల్లు వున్నాయి. రాబడిపన్ను చట్టం క్రింద సాధారణ అమ్మకాలపన్ను చట్టానికి సవరణగా ఈ బిల్లును తయారుచేశారు.

విశేషాధికారాలు

బిల్లు ప్రకారం వ్యాపారపు పన్ను అధికారులు చేసే ఉద్యోగులకు ఖాతా పుస్తకాలను, రికార్డులను, తనిఖీచేయడానికి విశేషాధికారము, దుకాణాలను ఇతర స్థలాలను సోదాచేసే అధికారము, బంట్రోతులు పుస్తకాలను స్వాధీనపరచుకునే అధికారమూ అన్నీ లభిస్తాయి.

దొంగలెక్కలు చూపేవారికి శిక్ష

దొంగ లెక్కలు చూపించినవారికి దాచిన అమ్మకం మీదకు 1½ రెట్టింపు పన్నును విధిస్తారు. అసలు లెక్కలనే చూపించనివారివిషయ మొత్తం అమ్మకం మీదనే 1½ రెట్లు పన్ను వేస్తారు.

రాష్ట్రంలో అమ్మకాల పన్ను వసూళ్ల ఆదాయం తగ్గిపోవడంవల్ల ప్రభుత్వం ఇలాటి జాగ్రత్తలు పడవలసి వస్తున్నట్లు ఆ బిల్లు అవతారికలో వివరించారు. అమ్మకం పన్ను ఆదాయం తగ్గడానికి కారణాలుగా పన్నులు సరిగా లెక్కలు చూపించకపోవడం, కొనుగోళ్లను సరిగా పద్దు చెయ్యకపోవడం, దొంగ ఖాతాలు ప్రాయడం, దొంగచేర మీద పన్నుకు అమ్మడం మొదలైనవి చేర్కొన్నారు.

అసలు చట్టంలో తనిఖీ తర్యలు తీసుకునేందుకు అవకాశాలు చేయబడి వుండేవి. అందువల్ల పన్నులు ఈ రకంపనులు చేసి పన్ను ఎగకొట్టగల్గుతున్నారు. అందుకే ఇప్పుడు ఈ బిల్లు అవసరం అవుతున్నది అనిగూడా ఈ అవతారికలో చేర్కొన్నారు.

తప్పుచేసే వారికోసం

అమ్మకాలపన్ను అధికారులు ప్రస్తుతం చూడవలసి వున్నారు. దాన్ని ఈ బిల్లు రెండింటికీ తగిస్తున్నది. ఇక తప్పుచేసినవారికి శిక్షలు వెయ్యడానికి గాను అసలు చట్టంలో 9 వ సెక్షనును ఈ బిలువ్యారా ప్రభుత్వం సవరిస్తుంది. ఈ విషయం ఇందులో 8 వ అంశంగా వుంది.

ఈ బిల్లులో జాబితా అంశాన్ని జనవరి 1954 ఆదాయం రాబడిపట్టాన్ని అనుసరించి పన్నుకట్టనివారిని శిక్షించేందుకు, పన్ను కాజేయడానికి అధికారాలను ప్రభుత్వం సంక్రమింప చేసుకుంటున్నది.

అమ్మకాలపన్ను చట్టంలో 17 వ అంశాన్ని ఈ బిల్లులోని 6 వ అంశం సవరిస్తుంది. ఈ సవరణనుబట్టి వ్యాపారపు పన్నుల ఉద్యోగులకు విశిష్టాధికారాలు పత్రం చేయబడుతున్నాయి. ఇందులో 8 ఉద్యోగులకు వరుసల బల్లను అనేందుకు, పోదాచేసేందుకు గూడా అధికారాలు ఏర్పాటైనాయి.

పశ్చిమగోదావరిలో భూదానోద్యమం

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

పాలకొల్లు, నవంబరు 19: పశ్చిమగోదావరి జిల్లా పట్టపాలెం గ్రామానికి ఆచార్య వినోబాభావే బయలుదేరి నర్సాపురం తాలూకా పాలకొల్లు 26 వ తేదీన వస్తారు. అంతటితో నర్సాపురం గోదావరి జిల్లాలో ఆచార్య భావే యాత్ర ప్రారంభమవుతుంది.

ఇతర జాతీయోద్యమాలు అన్నింటిలో వలెనే యీ ఉద్యమంలో కూడా విరివిగా పాల్గొని సఫలం చేయవలసిందిగా కాంగ్రెసు సంఘాలకూ, కార్యకర్తలకూ కాకినాడ పట్టణపుర ప్రముఖులకూ ఇతర రాజకీయ పార్టీలకూ విజ్ఞప్తిచేస్తూ ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు అయ్యారి సత్యనారాయణ రాజుగారు ఒక ప్రకటన చేశారు. వినోబాజీని పశ్చిమగోదావరి జిల్లాలో ఘనంగా స్వాగతించి ప్రజలకూ విజ్ఞప్తిచేశారు.

సైగాన్‌లో జరిగిన కల్లోలాలు

పరిహారం చెల్లింపు

న్యూఢిల్లీ, నవంబరు 21: సైగాన్‌లో ఇటీవల సంభవించిన కల్లోలాలలో జరిగిన నష్టానికి పరిహారంగా రు 1556668 డబ్బుగా వియత్నాం ప్రభుత్వం అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి చెల్లించినట్లు శ్రీ చాంద్రా నేడు లోక్ సభలో చెప్పారు. భారతీయ సిబ్బందికి ఇందులో లభించింది రు. 87840 మాత్రమే

అమెరికాతో మైత్రి సంధికి అవకాశాలు

న్యూఢిల్లీ, నవంబరు 21: అమెరికాతో మిత్రత్వ సంధి చేసుకోవడానికి అవకాశాలేమీ ఇప్పుడు కన్పించడం లేదని విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చాంద్రా నేడు లోక్ సభలో శ్రీ యస్. యస్. బానుకు తెలిపారు. తమ్మదాడి జాన్‌సన్ ఏదో చర్చలు మాత్రం జరిగినట్లు వెల్లడించారు.

బాగ్దాద్ ఒడంబడిక రాజ్యాల సమావేశం

బాగ్దాద్, నవంబరు 21: బ్రిటన్, ఇరాక్, పాకిస్థాన్, ఇరాన్, టర్కీల బాగ్దాద్ ఒడంబడిక రాజ్యాల సంఘం సమావేశం ఇవాళ ఇరాక్ ప్రధాని అధ్యక్షతన క్రింద ప్రారంభమయింది. బ్రిటిష్ విదేశాంగ మంత్రి, మిగిలిన రాజ్యాలకు చెందిన ప్రధాన మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. పశ్చిమాసియా ప్రాంతాన్ని దురాక్రమణనుండి రక్షించడం, ఆర్థిక, సామాజికాభివృద్ధి కార్యక్రమాలలో పరస్పర సహాయపడడం ఒడంబడిక లక్ష్యాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి హెరాల్డ్ మాక్మిలన్ వివరించారు. ఈ రాజ్యాలకు అమెరికా సహాయం పుష్కలంగా లభిస్తుందని వారు తెలిపారు. ప్రత్యేకోద్యోగంపైన అమెరికన్ పర్యవేక్షకులు కూడా ఈ సంఘం సమావేశంలో పాల్గొంటున్నారు.

ఇరాక్‌యుద్ధ దౌర్జన్యానికి సూరయ్యనీ అరబ్ దేశాలపైనా పరో అరబ్ సంధీ సమర్థించి ఇరాక్ సహాయం చెయ్యడానికి సిద్ధమేయని ఇరాక్ ప్రధాన మంత్రి ప్రకటించారు.

ఉపాధ్యాయుల ఉద్యోగ యోగ్యతా పత్రాలు

రద్దు అయినవాటిని తిరిగి ఇస్తారని గవర్నర్ ప్రకటన

కడప, నవంబరు 21: "రాజకీయ కారణాలవల్ల లోగడ తాత్కాలికంగా రద్దుచేసిన ఉపాధ్యాయుల ఉద్యోగ యోగ్యతాపత్రాల (సర్టిఫికేట్లు)లో దాదాపు అన్నింటినీ తిరిగి ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించారు. మరీ చిక్కు సందర్భాలేమైనా ఉంటే వాటిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తారు" అని ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదీ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమాఖ్య కార్యదర్శి శ్రీ వి. విజయరాఘవరావు కడప జిల్లా ఉపాధ్యాయులసంఘం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరామయ్య గవర్నరును కలుసుకుని ఒక విజ్ఞప్తి సమర్పించారు. తప్పు స్వామి సంఘం నివేదిక ప్రకారం రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలన్నింటినీ ప్రభుత్వం తీసుకుని నిర్వహించాలని వారు కోరారు.

ప్రభుత్వం ఈ సిఫార్సును ఆమోదించి నెలూరు, విశాఖపట్టణం జిల్లాలలో ప్రయోగాత్మకంగా అమలు జరిపి చూస్తున్నారనీ, దీన్ని మిగిలిన జిల్లాలలో కూడా అవసరమైన మేరకు జరిపే విషయం పరిశీలిస్తానని గవర్నరు చెప్పారు.

జీతాలు ఎక్కువ చెయించాలన్న కోరికకు సమాధానంగా అందుకు సంబంధించిన అధికారులు అవిషయం పరిశీలిస్తారని గవర్నరు చెప్పారు.

కోస్తాలో విపరీత వర్షసూచన

మద్రాసు, నవంబరు 22: దక్షిణ కోస్తా జిల్లాలలోను, రాయలసీమలోను రేపు పాయంత్రంనుంచి అధికంగా వర్షాలు కురుస్తాయి. ఉత్తరకోస్తాలో స్థానికంగా కురుస్తాయి. కోస్తా జిల్లాలన్నిటికీ రేపు మరో 48 గంటలలోగా విపరీత వర్షాలు కురుస్తాయి.

ఆంధ్ర వాణిజ్యమండలి

మద్రాసు, నవంబరు 23: కాంగ్రెసు వాణిజ్య ప్రతినిధివర్గం రేపు పాయంత్రం 4-30 గంటలకు ఆంధ్ర వాణిజ్య మండలి కార్యాలయానికి వచ్చి, మండలి సభ్యులతో కాంగ్రెసు భారతదేశాల పర్యటన గురించి మాట్లాడుతారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు

న్యూఢిల్లీ, నవంబరు 21: కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ యు. యస్. కౌన్మాడీని నియమించారు.

శ్రీ కౌన్మాడీ ప్రస్తుతం ప్లానింగ్ కమిషన్‌కు సలహాదారుగా ఉన్నారు. సర్వీస్ కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ కౌన్మాడీ నియమించారు; కాని వారు ఆ పదవిని నిరాకరించారు. న్యు. ఢి.

అసాధారణ శక్తి గలిగిన బాలురు

కాదు, విటమిన్లతో అలంకరణే అదినమంచి పుష్టికరమైన పార్లే విటమిన్లలోని గ్లూకోద్వారా, శక్తి నంతటినీ.

పార్లే గ్లూకో బిస్కట్లు

విటమిన్లతో పూరితమైనవి

PG-38-1A.TL.

ప్రజాశిక్షా, అభివృద్ధిశాఖ

ప్రకటన

ఆంధ్ర రాష్ట్రములోని జాతీయవిద్యాసంస్థలలో 250 మంది గ్రామీణ సేవకులను నిర్మాణంచుటకొరకు 26 వ తేదీ నవంబరు, 1955 నేడి వరకూ దరఖాస్తులను కోరుతున్నారు. నిర్మాణంచేయబడు, నిర్మాణించిన అభ్యర్థులు 12 నెలలపాటు ప్రాథమిక వ్యవసాయములోనూ, ఆతర్వాత 6 నెలలుపాటు విశేష విధానములలోనూ శిక్షణ పొందవలెను. శిక్షణ విజయవంతముగా ముగిసినమీమట్టకు, శాశ్వత సేవ్యక్తులు గ్రామీణసేవకుల ఉద్

భారత రైల్వే పనివారల ఫెడరేషన్ మహాసభల ఆహ్వానసంఘం కార్యదర్శి - జి. ఎల్. నరసింగరావుగారు.

విజయవాడలో నిన్న, యివాళ జరిగిన భారత రైల్వే ఫెడరేషన్ పనివారలమహాసభ, ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ పి. సుబ్బరామయ్యగారు.

రైల్వే సిబ్బంది ఐకమత్యం

ముఖ్యమని విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 31: ఐకమత్య సాధనకు కృషి చేయవలసిందిగా రైల్వే పనివారికి జాతీయ రైల్వే పనివారల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసవాడ విజ్ఞప్తిచేశారు. రెండురోజులుగా ఇక్కడ జరుగుతున్న సమాఖ్య వార్షిక సభలు చేటితో పరిసమాప్తమైనవి.

సమాఖ్య నిబంధనావళిని ఈ సభలలో రూపొందించారు. సక్రమంగా ఎన్నికైన ప్రతినిధులతో కార్యవర్గం ఏర్పడింది. కనుక రైల్వే పనివారికి రైల్వేశాఖతో వచ్చే వివాదాల పరిష్కార సంప్రదింపులలో సమాఖ్యకు ఇకముందు ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉన్నది. అందువల్ల ఈ వార్షిక సభలు సఫలమైనవని సమాఖ్య ప్రతినిధులలో ఒకరు అన్నారు.

అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్య, భారత జాతీయ రైల్వే పనివారల సమాఖ్య 1953 లో కలిసిపోయి ఏకైక సమాఖ్య ఏర్పాటయింది. కాని, నిబంధనావళిని ఆమోదించి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అప్పటినుంచీ ఈ వార్షిక సభల వరకూ సమాఖ్య సమావేశం జరగనేలేదు. తాత్కాలికంగా యేర్పాటయిన కార్యవర్గమే ఇంతవరకూ పనిచేస్తూ వచ్చింది.

శ్రీ వాసవాడ ఈ రెండు రోజుల సమావేశాన్ని ముగింపుచేస్తూ ఆంధ్రలో చేసేవి పారిశ్రామికుల స్థితిగతులను ప్రస్తావించి వారికి సహాయపడేందుకు కనీస వేతనం రూ. 10 చేసేవి వస్త్రాలైనా కొనవలసిందిగా రైల్వేపనివారికి విజ్ఞప్తి చేశారు.

ఐకమత్య సాధనకు కృషి

రైల్వే పనివారిలో అభిప్రాయభేదాలను తొలగించి ఐకమత్యం పెంపొందించే ఉద్దేశంతో శ్రీ ఎస్. గురుస్వామితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని శ్రీ వాసవాడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

రైల్వేపనివారి కోరికల విషయమై గట్టిగా కృషిచెయ్యడానికి వీలుగా రైల్వే పనివారందరినీ ఒకేఒక సంఘంలోకి తీసుకువచ్చే ప్రయత్నం కొనసాగించే అధికారం శ్రీ వాసవాడకు సమాఖ్య ఇచ్చింది.

నిన్న ఇక్కడ మరణించిన శ్రీ కె. పెద్దన్న గురించి ప్రస్తావించడం పూనా నుంచి వచ్చే ప్రతినిధుల విషయమై కొంత తగాదా జరిగినందున, కేంద్ర మండల ప్రతినిధుల జాబితా ఇంతవరకూ తమకు రాలేదనీ ఆయన సభకు వచ్చిన ప్రతినిధి అవునో కాదో చెప్పలేనని శ్రీ వాసవాడ అన్నారు.

రైల్వే సిబ్బంది జీతాల సంస్కరణ

అవసరమని తీర్మానం

విజయవాడ, నవంబరు 21. రైల్వే ఉద్యోగుల జీతాల స్కేళ్లను పునఃపరిశీలించి ఎక్కువ చేసేటందుకు వెంటనే ఒక సంఘాన్ని నియమించవలసిందిగా రైల్వేల శాఖను కోరుతూ భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య వార్షిక మహాసభలో తీర్మానించారు.

శ్రీ ఎస్ ఆర్. వాసవాడా అధ్యక్షతను నిన్న ప్రారంభమయిన ఈ మహాసభ నేడు ముగిసింది.

కనీస వేతనం పూర్తిగా జీతంలో కలిపివేయాలనీ, జీతాల స్కేళ్లలో తికమకలు తగ్గించివేయాలనీ, ఫింటను విక్రయంలో వచ్చిన పద్దతిని ప్రవేశపెట్టాలనీ, రెండవ ప్రణాళిక పూర్తిఅయేసరికి ఉద్యోగులలో 75% కంటె ఇళ్లు కట్టించే ఏర్పాటు చేయాలనీకూడా తీర్మానించారు.

మద్యనిషేధం అవసరం

త్రాగుడు మానవాళ్ళున్నంతకీ పెద్ద అవరోధం. కనుక అభివృద్ధి కార్యక్రమాలలో మద్యనిషేధ కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వవలసిందిగా కోరుతూ ఒక్క తీర్మానం చేశారు. మద్యనిషేధ కార్యక్రమ పరిశీలక సంఘం సిఫార్సులపట్ల సంతోషం ప్రకటించి ఆ సంఘం నిర్ణయించిన తేదీలోగా సిఫార్సులను అమలు జరపమని అభ్యర్థించారు. మద్య నిషేధ కార్యక్రమం గురించి ప్రచారం చేయవలసిందిగా అనుబంధ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల 70 వ వార్షికోత్సవం నవంబరు 17 నాడు జరిగింది: శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాసు, శ్రీ గోపాలరెడ్డి (అధ్యక్షుడు), డా॥ పాలన్ (ప్రిన్సిపాల్), శ్రీ కె. రఘురామయ్య.

తూర్పుగోదావరిజిల్లా పోగాకు రైతులు-వర్తకుల ప్రథమ మహాసభ యీ నెల 16 తేదిని రాజమండ్రి శ్రీ విక్రమ మందిరంలో శ్రీ కె. రఘురామయ్య అధ్యక్షతన జరిగింది. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పోలిన వెంకట్రావు స్వాగతమిచ్చారు.

పాండిచేరీలో క్రైస్తవ మతాచార్యులను రాష్ట్రపతికి, పాండిచేరీరాష్ట్ర పాలకుడు శ్రీ కేవల్ సింగ్ పరిచయం చేశారు.

ఉయ్యూరు సహకార భూమితనఖా బ్యాంకు

ఉయ్యూరు, నవంబరు 16: సహకార భూమితనఖాబ్యాంకు నిర్వాహక వర్గానికి శ్రీ చలసాని వెంకటకృష్ణయ్య అధ్యక్షతన యీనెల 11 న ఎన్నికలు జరిగాయి. శ్రీ చలసాని వెంకటకృష్ణయ్య అధ్యక్షులుగా, గురజాడ రామచంద్రయ్య కోశాధికారి, శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడు, బొడ్డపాటి సత్యనారాయణ, శ్రీ సూర్యదేవర సుబ్బయ్య, శ్రీ తమ్మల లక్ష్మయ్య, శ్రీ భీమవరపు వెంకటసుబ్బారెడ్డి శ్రీ యార్లగడ్డ వెంకటామయ్య, శ్రీ తన్నీరు లక్ష్మయ్య సభ్యులు.

ఆంధ్ర ఎం. ఎస్‌సి

జాలారు, నవంబరు 30: ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ యీ దినవిద్యార్థులకు ప్రథమ శ్రేణి ఫీజస్ ఎం. ఎస్‌సి. డిగ్రీ యివ్వడానికి నిశ్చయించారు. శ్రీయుతులు: ఎం. జగన్నాథరావు, ఎస్. వి. ఆర్. అప్పారావు, కుమారి ఉషూదేవి కంటాయత్.

భారత సర్వోదయ సమ్మేళనం

తిరుపతిలో జరపాలని నిర్ణయం

కడప, నవంబరు 19: అఖిలభారత సంస్కృతీ విద్యాపీఠానికి నిలయమైన తిరుపతిలో అఖిలభారత సర్వోదయ సమ్మేళనం జరపాలని నెల్లూరు రాయలసీమ జిల్లాల ఖాదీ సంఘాలకుల సమావేశంలో తీర్మానించారు.

శ్రీయుతులు సూరి రాధాకృష్ణయ్య, దోరణాల వెంకటరత్నం, వి. వీరబ్రహ్మం, పలుజోలు బాలకృష్ణారెడ్డి, వి. రామిరెడ్డి, ఎ. రామచంద్రారెడ్డి, జి. దక్షిణామూర్తి మొదలైనవారు సమావేశానికి వచ్చారు.

కడపజిల్లాలో వినోబాజీ పర్యటన ఏర్పాట్లను సమావేశం ప్రారంభంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యకర్తల సంఘ కార్యదర్శి వి. వీరబ్రహ్మంగారు వివరించారు.

ఈ జిల్లాలో మొత్తం 11 మండల గ్రామాలలో వినోబా పర్యటించాలి. కార్యక్రమాన్ని ఆహ్వానించవలసిందిగా సర్వ సేవాసంఘాన్ని కోరుతూ తీర్మానించారు.

రాయలసీమ నెల్లూరుజిల్లాలో ఇంతవరకూ మొత్తం 31 వేల ఎకరాలభూమి విరాళం వసూలయింది. ఈ జిల్లాలకోటా 50 వేల ఎకరాలు. మిగతా 29 వేల ఎకరాలు వినోబాజీ ఇక్కడికి వచ్చేలోగా వసూలు చెయ్యడానికి కార్యక్రమం నిర్ణయించుకున్నారు.

కొలచనకోటలో పాఠశాల భవనం

ఒంగోలు, నవంబరు 17: కొలచనకోట గ్రామంలో యీనెల 14 వ శ్రీ నెహ్రూ జన్మదినసభలో పిల్లలకు పాఠశాలభవనం నిర్మించే నిమిత్తం శ్రీ మాదపట్టి పుల్లయ్య ప్రభృతులు రు 1000 విలువచేసే స్థలం దానంచేశారు. శ్రీ బి. రామకృష్ణారెడ్డి భవనానికి శంకుస్థాపన చేశారు.

ఈభవనంతోపాటు జాతీయవికాస విస్తరణశాఖ రు 1600 ఖర్చు చేయాలని ఉద్దేశించారు. పాఠశాలల సీనియరు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ యం. యల్. నారాయణప్ప ప్రసంగించారు. అటల పోటీలు, బహుమతిప్రదానం జరిగింది.

ఐదుగురు శాసనసభ్యుల ఎన్నిక రద్దుచేయాలని దరఖాస్తులు

ఏలూరులో ఎన్నికల న్యాయస్థానం విచారణ

ఏలూరు, నవంబరు 30: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు, జొన్నలగడ్డ పాలూరు, పార్వతీపురం, భద్రాచలం ప్రతిపాడు అతిలి గుంటూరు నియోజకవర్గాలనుంచి ఎన్నికైన సభ్యుల ఎన్నిక చెల్లకపోవడంటూ దాఖలైన ఏడు దరఖాస్తులను ఎన్నికల న్యాయస్థానం 17 వ తేదీ నుండి విచారణ ప్రారంభించారు.

న్యాయస్థానం అధ్యక్షులు శ్రీ జ. నాగిరెడ్డి. మిగతా సభ్యులు శ్రీ మాదిరెడ్డి సీతారామయ్య, శ్రీ చిలకమర్తి నరసింహార్యులు.

ఈ దరఖాస్తులపై వాదోపవాదాలు విని వివాదాంశాలు నిర్ణయించి డిసెంబరు 21 కి వివరణ వాయిదా వేశారు.

భద్రాచలం, పార్వతీపురం, పాలూరు నియోజకవర్గాల అభ్యర్థులపై దాఖలుచేసిన ఆక్షేపణ దరఖాస్తుల వివరాలు:

భద్రాచలం నియోజకవర్గంలో షెడ్యూల్డ్ జాతుల రిజర్వుడు నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ శ్యామల సీతారామయ్య ఎన్నిక సక్రమమైనది కాదని, వారి ఎన్నిక రద్దుచేసి తాము ఆ నియోజక వర్గానికి ఎన్నికైనట్లు ప్రకటించవలసినదని శ్రీ కొరం బాపన్న దొర దరఖాస్తు దాఖలు చేశారు.

శ్రీ బాపన్నదొర దరఖాస్తులో ఈ క్రింది విషయాలు అభివర్ణించారు. ఈ నియోజక వర్గానికి శ్రీ శ్యామల సీతారామయ్య, శ్రీ కొండమొదలు రామిరెడ్డి అభ్యర్థిపత్రాలు దాఖలు చేశారు. శ్రీ రామిరెడ్డి తిరువాతి ఉపసంహరించుకున్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 17వ (బి) నిబంధన ప్రకారం శాసనసభకు ఎన్నిక కావలసిన వ్యక్తికి 25 సంవత్సరములు వయస్సుండి ఉండాలి. ప్రతివాది సీతారామయ్యగారికి, అభ్యర్థిపత్రము పరిశీలనకు వచ్చే సరికి 25 సంవత్సరాల వయస్సులేదు. ఈ విషయమై దరఖాస్తుదారు ఎన్నికాధికారివద్ద ఆక్షేపణ తెలియచేశారు. ప్రతివాది తన అభ్యర్థిపత్రంలో తన వయస్సు 26 అని అసత్య ప్రకటన చేశారు. వోటర్ల జాబితాలో కూడా సీతారామయ్యగారి వయస్సు 26 అని ఉన్నదని ఆ ప్రకారం సీతారామయ్యగారి అభ్యర్థిపత్రం నెల్లతిరస్కరించాలని దరఖాస్తుదారు ఆక్షేపణ తెలియచేశారు. ఎన్నికాధికారు ఆక్షేపణలను లెక్కచేయలేదు. సీతారామయ్యగారివి వారి వయస్సు ధృవపర్చుకోవలసిందిగా కోరలేదు. అందువల్ల దరఖాస్తుదారు ప్రతివాది వయస్సు 25 కు తక్కువని నిరూపించే యితర ఆధారాలు చూపించవలసిందిగా కోరారు. ఇది 11-15 గంటలకు జరిగింది. దరఖాస్తుదారు అదివరకే తమ వీలు వారివద్ద, సీతారామయ్యగారి పుట్టినతేదీ కోరకు పత్రము దరఖాస్తు చేశారు. అందువల్ల, ఎన్నికాధికారి, కోరిన, యితర ఆధారాలు దాఖలు చేసేందుకు 8 గంటల వరకూ వ్యవధి యివ్వవలసిందిగా కోరడమైంది. ఎన్నికాధికారి అలా వ్యవధియివ్వలేదు. దరఖాస్తుదారు అవాక్కై 12-30 కు సీతారామయ్యగారిజన్మతేదీ తెలియపర్చే పత్రం దాఖలుచేశారు. ఆ పత్రంలో వారు 30-4-31 న పుట్టినట్లున్నది. కాని ఎన్నికాధికారి సీతారామయ్యగారి అభ్యర్థిపత్రాన్ని అంగీకరిస్తూ యిదివరకే ఉత్తర్వులు యిచ్చి ఉన్నదానిని పునర్విచారణ చేయ వీలు లేదని అన్నారు. ఎన్నికదారుల జాబితాలో వయస్సు 24 అని ఉన్నప్పటికీ, తాము ప్రతివాది వయస్సు 25 కు తక్కువని నిరూపించే ఆధారం చూపించినప్పటికీ, ప్రతివాది అభ్యర్థిపత్రాన్ని అంగీకరించడంలో ఎన్నికాధికారి చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. కనుక ప్రతివాదికి ఎన్నికయిన వదానికి వయస్సు సంబంధించినంతవరకూ అర్హతలేదు. అందుచేత భారీ ఎన్నిక రద్దుచేసి, ఆ నియోజకవర్గానికి సక్రమమైన అభ్యర్థిపత్రంగల ఒకే ఒక అభ్యర్థియైన దరఖాస్తుదారు ఎన్నికైనట్లు ప్రకటించాలి."

దరఖాస్తుదారు తరపున శ్రీ ఎస్. కె. వి. కృష్ణారావుగారు వాదించారు.

పార్వతీపురం నియోజకవర్గం

పార్వతీపురం నియోజకవర్గంలో ఎన్నికైన శ్రీ పైరిదర్ల చంద్రమౌళి (స్వతంత్ర) ఎన్నిక రద్దుచేయవలసిందిగా శ్రీ పీకటి పరశురామ్ జాయుడు (విశ్వ కాంగ్రెసు-కృషికార్) దరఖాస్తు దాఖలు చేశారు.

తమ దరఖాస్తులో పరశురామ్ జాయుడుగారు, యిలా తెలియచేశారు ప్రతివాది ప్రజాప్రాతినిధ్యం చట్టం 7, 8, 9 సెక్షనుల ప్రకారం అర్హతలేని వారు. ముఖ్యంగా వారు 1949-50 లో ప్రభుత్వంవారి ధాన్యసేకరణ ఏజెంటుగా ఉండి, ప్రభుత్వంతో లావాదేవీలు, బాధ్యతలు కల్గి ఉన్నారు. వారి అభ్యర్థిపత్రం దాఖలుచేసేప్పటికి వారికి ప్రభుత్వానికి లావాదేవీలు, బాధ్యతలూ ముగియలేదు.

"వారు స్వయంగా కాకుండా, వారి ఏజంటు శ్రీసుడ్డ సత్యం ద్వారా కూడా ప్రభుత్వంతో పై సంబంధంలో బాధ్యతలు నెరవేర్చవలసి ఉన్నది."

"ఏనుష్టి కుటుంబంలో ఒకరైన తన అన్నగారి మైనరు కుమారుని పేర ఉప్పు తయారు చేసేందుకు ప్రభుత్వం నుండి కవులు తీసికొన్నారు, అదేవిధంగా ప్రభుత్వంపట్ల కొన్ని బాధ్యతలుకల్గి ఉన్నారు. అందువల్ల ద్విజాలై ఉన్నారు. ఎన్నికదార్ల జాబితాలో కూడా వారి పేరు కెడుగా (క్షత్రియ) అని ఉదహరింపబడింది. ఈవిధంగా రిజర్వ్ స్థానానికి అభ్యర్థిపత్రాలు దాఖలుచేసిన ఈ అభ్యర్థులిద్దరూ, అందుకు అర్హత లేనివారై యున్నారు. అభ్యర్థి పత్రాల పరిశీలన కాలంలో మొదట ప్రతివాదిపైన దెల్పిన కారణాలవల్ల ప్రజా ప్రాతినిధ్యచట్టం సెక్షన్ 14 (2) ప్రకారం షెడ్యూల్డు అటవికజాతులకు చెందిన వారు కారని దరఖాస్తుదారులు ఆక్షేపణ తెలియచేశారు. కాని ఎన్నికాధికారి ఆక్షేపణను విచారించి నిర్ణయించకుండా, దరఖాస్తుదారు తెల్పిన ఆక్షేపణలు, ప్రతివాదుల అభ్యర్థిపత్రాలు అంగీకరించడానికి వీలులేదనుకుంటున్నట్లు తెలిపి, ఎన్నికలు జరిపారు. ఈ విధంగా ఎన్నికాధికారి, చట్టంలో నిర్ణయించిన విధానానికి విరుద్ధంగా అక్రమంగా అభ్యర్థిత్వాలు అంగీకరించడం వల్ల ఎన్నికంతా అక్రమంగా జరిగినది."

1 వ ప్రతివాది తిరుపున శ్రీ కందాళ సర్వేశ్వరశాస్త్రి వాదిస్తూ ఎన్నికాధికారి అభ్యర్థి పత్రాలు పరిశీలనకాలంలో, తన వద్ది దాఖలుచేసిన పాస్‌పోర్టును ఆధారంచేసికొని, 1,2వ ప్రతివాదుల అభ్యర్థిత్వాలను సక్రమంగానే అంగీకరించారన్నారు అభ్యర్థిత్వాన్ని అంగీకరిస్తే, వారు కారణాలు తెలుపనవసరం లేదు. నిరాకరిస్తేమాత్రం తెలిపాలి. అభ్యర్థిపత్రం అంగీకరించామని వ్రాయడంలోనే, దరఖాస్తుదారు తెల్పిన ఆక్షేపణలు చెల్లతగినవి కావని నిర్ణయించినట్లేనని యున్నది.

'ఇండియన్ ఇండస్ట్రీస్, ఎగ్జిబిషన్ డెల్హీ'

చూచుటకు 30—11—55 తేదీని రాజమహేంద్రవరమునుండి స్పెషల్ జనతా కోచ్ బయలుదేరుటకు ఏర్పాట్లు చేసితిమి. నాగపూర్, ఆగ్రా, డెల్హీ, అహమ్మదాబాద్, బొంబాయి, సికింద్రాబాదులు గూడ ప్రయాణములో చూడ వచ్చును.

మొత్తం 20 రోజుల ప్రయాణంలో డెల్హీలో 9 రోజులు వుండు ఏర్పాట్లు.

రెండు పూట్ల భోజనము, ఉదయం కాఫీ కాని టీ, పరా టిక్కట్టు 1-3 రూ. 150/- మాత్రమే.

కొద్ది సీట్లు మాత్రం కలవు. పూరి టిక్కట్టు సామ్ము 27—11—55 తేదీలోగా కట్టి మీ సీట్లు రిజర్వు చేసుకోవలెను.

ఇతర వివరములకు: గది నెం. 2, మల్టీవారి మేడ, వల్లమందు వంధు, రాజమహేంద్రవరము.

ఆర్గనైజరు: వంకెద్దు పంకజపార్వతీశం, పారిశ్రామికవేత్త.

ప్రత్యేక దీపావళి కానుక

గెలవండి రు. 1,00,000 గెలవండి

రిజిస్టర్డు నెం 242 పోటీ నెం 10

ఆంధ్ర ప్రభుత్వము సర్టిఫై చేసింది

మా సీలు "క్రి" సొల్యూషన్ M/s ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బెంగుళూరు వారివద్ద ఉంచినాము. 1-వ బహుమతి - ఆల్ కరెక్టు, రు. 50,000; 2-వ బహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు 25,000 3-వ బహుమతి మొదటి ఒక లైను కరెక్టు రు. 12,500; 4-వ బహుమతి మొదటి రెండు సంఖ్యలు కరెక్టు రు. 6,250. (మా అధికార "క్రి" సొల్యూషన్‌కు అడ్డుగా, నిలువుగా పరిశీలించవలెను), అందరికన్నా హెచ్చు ఎంట్రీలు పంపిన వారికి ప్రత్యేక కానుక-ఒక హీల్ మాన్ కారు, లేదా రు. 8000/- రొక్కము; ఆల్ కరెక్టు విన్నర్‌కు రు. 5,000 ప్రత్యేక బహుమతి గ్యారంటీగా ఇచ్చెదము.

78 KEy S. 10 to 25-70

ఆఖరు పోస్టింగ్ తేది 6-12-55
ఫలితం తేది 14-12-55

ప్రత్యేక ప్రవేశ రుసుం:
ప్రతి ఎంట్రీకి రు. 1-0-0; 8 ఎంట్రీలకు రూ 2/-, 9 ఎంట్రీలకు రు. 5/-, 20 ఎంట్రీలకు రు. 10/-, 60 ఎంట్రీలకు రు 25/- & 150 ఎంట్రీలకు రు. 50/-

24	27	13	11
12	10	23	25
15	17	20	15
19	21	14	

గళ్లు పూర్తిచేసే పద్ధతి:- చదరములో అడ్డముగా, నిలువుగా, అయిదూలాలగా కూడితే 78 మొత్తం వచ్చేటట్లు 12 నుంచి 27 వరకూ గల సంఖ్యలు వాడాలి. ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వాడాలి తెల్లకాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా గానీ, లేదా మణియార్డరు ద్వారాగానీ సొమ్ము పంపవచ్చును. ఎంట్రీలకు M. O. రశీదులు జతపర్చి పంపవలెను. పనూలు సమ బహుమతుల మొత్తము వుండును. మేనేజరు నిర్ణయమే తుది నిర్ణయము, చట్టబద్ధమైనది. మూడతలుల, నిబంధనలు పూర్తిగా తెలుసుకొన్నవారు మాత్రమే పోటీ చేయాలి. 4 అణాలు భారత తపాలాబిళ్ళలు పంపినచో, ఫలితము పోస్టు ద్వారా పంపెదము. (కాస్టు పోస్టల్ ఆర్డరులను మేము అంగీకరించేదిలేదు.) ఎంట్రీలు క్రింది చిరునామాకు పంపండి

అశోకా కాంపెటిషన్సు నెం. 10

80, చేతాజీ రోడ్డు, (12) కుప్పం. (ఆంధ్ర రాష్ట్రము)

మీరే...
చాలా అందంగా వున్నారు...

దానికి తగిన కారణంకూడా వుంది అదేమిటంటే, ఫేషన్లో ఉన్నతమైన జస్మిన్ రేయాన్ సిల్క్‌లను మీరు యెంచుకొన్నారు కనుక ఇది, నాణ్యమునై మీకున్న ప్రేమను ఫేషన్లో మీకున్న మంచి రక్తిని స్పష్టముగా సూచించును జస్మిన్ రేయాన్ పిట్కాలు ప్రతివిమిషము మారుచున్న అభిరుచులకు అనుకూలముగా వుండులాగున, వాటి యొక్క విలువైన రంగులతోను, ఉప్పొంగింప జేయు రకములతోను, ఫేషన్‌లను దిద్దుతున్నవి

మీరు చాలా అందంగా కనిపించాలంటే, జస్మిన్ రేయాన్ సిల్క్‌లను యెంచుకొనండి

వాడుకొనుటకు చాలా సులభము,

చాలా స్వల్పమైన ఖరీదు

జస్మిన్

రేయాన్ సిల్క్‌లకొరకు, పేరుపెట్టి అడగండి

జస్మిన్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి — 18

Printed and Published for Nageswara Rao Estates Ltd by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras 1 Editor S Sambhu Prasad